


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


## విడదల రజనిపై కేసు నమోదు




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 35 | బుధవారం 04 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...

### రేపు కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు




రాష్ట్ర అభివృద్ధి, నిధుల సమీకరణే ప్రధాన అజెండా

అమరావతి, విభజన హామీలపై చర్చించే అవకాశం

ఐటీ, విద్యా రంగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి

2లో

# వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి



### గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయం ఒప్పందాన్ని స్వాగతించిన సిఎం చంద్రబాబు

అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఒక చారిత్రక మైలు రాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18శాతంకు తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని



## ట్రంప్ ఒత్తిడికి ప్రధాని తలొగ్గారు



2లో

మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు

ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది

అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు

అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పవన్ సతీమణి



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా.. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం నాడు ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దేవాలయంలో తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మన సహనమే విజయానికి బాట

2లో

విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం

అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ

ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

## చంద్రబాబు, లోకేష్ ఆదేశాలతోనే అంబటి, జోగిల ఇళ్లపై దాడులు

### మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపణ



చంద్రబాబు, లోకేష్ ఆలోచనల మేరకే అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేశారని.. ఉద్ధేశపూర్వకంగానే ఆటవిక చర్యలకు పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు.

2లో

## పాలకులే గుండాల్లా... రౌడీల్లా మారారు




మళ్లీ వస్తాం..

2లో

మళ్లీ కొడతాం' అని హెచ్చరికలా

రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్న టీడిపి నేతలు

మండిపడ్డ మాజీమంత్రి విడదల రజని



## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

2లో

నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది

తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ

ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు

# లోకసభలో తీవ్ర ఉద్రిక్తత...

### 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్



బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు

వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్

చైర్ వైపు కాగితాలు విసిరి, సభకు

అంతరాయం కలిగించారని ఆగ్రహం

చైనా సరిహద్దు వివాదంపై చర్చకు

పట్టుబట్టిన రాహుల్ గాంధీ

2లో

మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై

సభలో వాగ్వాదం

## ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ


రాష్ట్రాన్ని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చడమే లక్ష్యమన్న సీఎం

లంబసింగిలో పీపీపీ విధానంలో కుంకుమపువ్వు సాగుకు ప్రణాళిక

ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం

రైతుల కోసం డిజి రైతు బజార్, కిసాన్ డ్రోన్ యాప్‌ల ప్రారంభం

2లో



## మేడారం జాతర విజయవంతం



ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం

ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర పూర్తి

మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క

2లో

ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

నంది పత్రిక
బుధవారం 04 - 02 -2026

# చంద్రబాబు, లోకేష్ ఆదేశాలతోనే అంబటి, జోగిల ఇళ్లపై దాడులు

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు, విజయవాడ ఎంపీల నేతృత్వంలో గూండాలు, కిరాయి మనుషులు, గంజాయి బ్యాచ్ దాడి చేశారు. పెట్రోల్ బాంబ్ విసరడంలో నైపుణ్యం సాధించిన వారితో జోగి రమేష్ ఇంటిపై దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే వందల మంది దాడికి పాల్పడ్డారు' పేర్ని నాని మండిపడ్డారు. 'అసాంఘిక శక్తులను కంట్రోల్ చేయాల్సిన పోలీసులే ఈ దాడులకు అండగా నిలిచారు. జోగి రమేష్ ఇంటిపై దాడికి నాయకత్వం వహించిన వారితో ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ చర్చలు జరిపారు. టీడీపీ గూండాలు పోలీసును కిందపడేసి దాడి చేసినా వారికి పట్టడం లేదు. ట్రైన్డ్ కిరాయి మూకలే పెట్రోల్ బాంబులను విసరగలుగుతారు. మాజీ మంత్రికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏంటి?. ఆటవిక చర్యలకు కొందరు అధికారులు అండగా ఉండటం చూసి కింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశినేని చిన్ని నాయకత్వంలోనే జోగి రమేష్ ఇంటిపై దాడి చేశామని టీడీపీ నేతలు పోస్టులు పెట్టారు. వారిపై ఏ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఇదేనా మీ పోలీసింగ్. కేసులో లోకేష్ పేరును చేర్చాలి కదా ఎందుకు చేర్చలేదు?. దాడి జరిగిన వెంటనే క్లూస్ టీమ్‌ను ఎందుకు పంపించలేదు. ఒక్క పోలీస్ అధికారైనా ఘటనా స్థలాన్ని పరిశీలించాలి కదా. మీ కమిషనరేట్ పరిధిలో ఇంత పెద్ద విధ్వంసం జరిగితే మీరు రారా?. మేం చిన్న ధర్నా పెట్టుకున్నా సెక్షన్ 30 పెడతారు. ఇప్పుడెందుకు సెక్షన్ 30 అమలు కాలేదు

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు, విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హై-స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ చైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు."ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

# మేడారం జాతర విజయవంతం

కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు. మా ఆదివాసీ సంస్కృతిలో నృత్యం అనేది ఒక భాగం. విదేశాల నుంచి వచ్చేవారు కూడా మా నృత్యాలను ఇష్టపడి చేస్తున్నారు. అలాంటప్పుడు మా సొంత గడ్డపై, మా సంస్కృతిలో భాగంగా నేను నృత్యం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఇది తన మూలాలకు, ప్రజలకు ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు. వచ్చే జాతర నాటికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో రాబోయే గోదావరి పుష్కరాల గురించి ములుగు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, ఏలూరు జిల్లాలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయిలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కోకో సిటీలో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి అన్ని ప్రక్రియలు ఒకేచోట ఉండేలా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో దీనిని అభివృద్ధి చేయాలని ఆయన స్పష్టం చేశారు. దీనితో పాటు మామిడి, జీడిమామిడి, కొబ్బరి తోటల్లో కోకోను అంతర పంటగా సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

**ప్రకృతి వ్యవసాయ హబ్‌గా ఏపీ** రాష్ట్రాన్ని దేశంలోనే అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసేందుకు ముందుకొచ్చారని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులను భాగస్వాములను చేస్తూ, సాగు విస్తీర్ణాన్ని 50 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించడం ద్వారా రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, వారి ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని వివరించారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యతను ధ్రువీకరించేందుకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయాలను ఏప్రిల్ నాటికి సిద్ధం చేయాలన్నారు. సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

**పంటల వైవిధ్యంపై ప్రత్యేక దృష్టి** సంప్రదాయ పంటలతో పాటు, వాణిజ్యపరంగా లాభదాయకమైన పంటల సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా, లంబసింగి ప్రాంతంలో స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కుంకుమపువ్వు సాగు చేపట్టే సంస్థలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అరటి ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో ఉన్నా, ఎగుమతుల్లో వెనుకబడ్డామని, ఇకపై ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

# ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు సీఎం గారితో సమావేశం

## నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి



**శిరివెళ్ల (నంది పత్రిక):** ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారితో సమావేశం కాబోతున్నట్లు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి పేర్కొన్నారు. కేసీ కెనాల్ పోతిరెడ్డిపాడు స్థానిక ఆయకట్టు కాలువలు చెరువులు తదితర వివరాలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతి లో జరిగే సమావేశానికి నీటి సంఘం చైర్మన్లు వైస్ చైర్మన్లు హాజరు కానున్నట్టు భూసిరెడ్డి తెలిపారు. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రితో జరిగే సమావేశానికి హాజరై నీటి సంఘం ప్రతినిధిగా ప్రభుత్వం అందించే సూచనలను సలహాలను స్వీకరించి రైతులకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. నీటి సంఘం ప్రతినిధులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని బూసి రెడ్డి వివరించారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ.

### కేసముద్రం పుర పోరులో 58 మంది అభ్యర్థులు

**కేసముద్రం, ఫిబ్రవరి 03(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి 58 మంది అభ్యర్థులు తుది పోరులో నిలిచారు. మంగళవారం వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో నామినేషన్ వేసిన 121 మంది అభ్యర్థులలో 63 మంది తమ నామినేషన్ లను ఉపసంహరించుకోవడంతో చివరికి 16 వార్డులకు కలిపి 58 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. కాంగ్రెస్ నుండి 16 మంది, బిఆర్ఎస్ నుండి 16 మంది, బిజెపి నుండి 16 మంది, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, డిఎస్పి నుండి ఒక్కరు, స్వతంత్రులు 7 గురు బరిలో నిలిచారు. నేటి నుండి అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. ఫిబ్రవరి 11న ఎన్నికల అనంతరం 13న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.




# వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటోందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని చంద్రబాబు పేర్కొన్నారు. భారత్ - అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు.

# మన సహనమే విజయానికి బాట

ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్స్ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# పాలకులే గుండాల్లా.. రౌడీల్లా మారారు

వైఎస్సార్‌సీపీ శ్రేణులను టార్గెట్ చేస్తూ టీడీపీ నేతల సృష్టిస్తున్న అరాచకంపై మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. పాలకులే గూండాల్లా, రౌడీల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 'మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం' అని టీడీపీ నేతలు మాట్లాడటం ఏ సంస్కృతికి నిదర్శనమని ప్రశ్నించారు. ఈరోజు(మంగళవారం, ఫిబ్రవరి 3వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన విడదల రజిని.. 'మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం అని ఎమ్మెల్యే మాధవి బెదిరిస్తున్నారు. ఆమెను టీడీపీ బలిపశువు చేస్తోందని గుర్తుంచుకుంటే మంచిది. మహిళా పక్షపాతి లాగ తెగ బిల్డప్‌లు ఇస్తారు.. మళ్లీ మీరే దాడులు చేస్తారు. కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారు. లడ్డూ ఇష్యూను డైవర్ట్ చేసేందుకు టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారు. మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెట్టారు. మాపై దాడి చేశారని ఫిర్యాదు చేస్తే.. కనీసం స్పందన లేదు. కూటమి పాలకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని గుడికెళ్లి మొక్కుకుంటే తప్పా. వెంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏం జరుగుతుందో మీకు బాగా తెలుసు కదా. వైఎస్సార్‌సీపీ వాళ్లు ఏ గుడికి వెళ్లొద్దని చట్టం చేయండి. తిరుమల లడ్డూ వ్యవహారంలో జరగని కల్తీని జరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. మేము కూటమి నేతలను నిలదీస్తున్నామనే మాపై దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. రాష్ట్రంలో రాజ్యాంగం లేదు.. ప్రజాస్వామ్యం లేదు.. శాంతి భద్రతలు లేవు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలసీ, రెడ్‌బుక్ పాలన నడుస్తోంది. రెడ్‌బుక్ అరాచకంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మీరెన్ని దాడులు చేసినా మేము ప్రజల పక్షాన పోరాడుతాం' అని స్పష్టం చేశారు.

# వైసీపీ నేతల ఇళ్లపై పెట్రోల్ బాంబులు

## రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తోందని వైసీపీ లీగల్ సెల్ మండిపాటు..!!



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 3 ( నంది పత్రిక )** రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కబడుతున్నాయని,కూటమి ప్రభుత్వ హయాంలో గూండారాజ్యం నడుస్తోందని వైసీపీ లీగల్ సెల్ నాయకులు పి.శ్రీనివాసులు, ఎం ప్రతాప్ రెడ్డి,తిమ్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ నేతలు అంబటి రాంబాబు,జోగి రమేష్ నివాసాలపై కర్రలు,రాడ్లు,పెట్రోల్ బాంబులతో జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజకీయ విభేదాల పేరుతో ఇళ్లపై దాడులు చేయడం,ఇంట్లో ఉన్న మహిళలపై భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు.తప్పు ఉంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి గానీ,న్యాయం కోరిన వారిపై దాడులు చేయడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తప్పుగా అనిపిస్తే కోర్టుకు వెళ్లాలని,అంతేగానీ గూండాలను రెచ్చగొట్టి ఇళ్లపై దాడులు చేయడం దారుణమని మండిపడ్డారు.

**ఇది ప్రజాస్వామ్యమా?? లేక ఆటవిక రాజ్యమా?? అని ప్రశ్నించారు.** తిరుపతి లడ్డులో కల్తీ లేదని సీబీఐ స్పష్టం చేసినప్పటికీ,ఆ అంశాన్ని వక్రీకరిస్తూ వైసీపీ నాయకులపై అవాకులు చవాకులు పేల్చడం సరికాదన్నారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం,దౌర్జన్యాలకు పాల్పడడం ద్వారా కూటమి ప్రభుత్వం డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే ఇలాంటి దాడులు, బెదిరింపులకు దిగుతోందన్నారు.ఇలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఊరుకునేది లేదని,చట్టపరంగా గట్టి పోరాటం చేస్తామని వైసీపీ లీగల్ సెల్ నాయకులు హెచ్చరించారు. భవిష్యత్తులో వైసీపీ నాయకులపై ఇలాంటి దాడులు కొనసాగితే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల వైసీపీ లీగల్ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పి శ్రీనివాసులు,నంద్యాల ప్రెసిడెంట్ ఏం.ప్రతాప్ రెడ్డి,అఫీషియల్ స్పోక్స్ పర్సన్ తిమ్మారెడ్డి, వివేకానంద రెడ్డి మరియు పలువురు నాయకులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## గడువు లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3నంది పత్రిక** నగరంలోని ఇల్లులేని పేదల కోసం నిర్మిస్తున్న కాలనీల్లో గడువులోపు గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. తిరుపతి పట్టణంలో గతంలో మొదట విడుదల ఇచ్చిన దాదాపు 15,000 మంది లబ్ధిదారుల గృహ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే అందించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మునిసిపల్ ఇంజినీర్లు, హౌసింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ఇప్పటికే తిరుపతి నగరానికి సంబంధించి దాదాపు మూడు వేల ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. మిగతా పెండింగ్లో ఉన్న నిర్మాణాలను పూర్తి చేసి ఉగాది నాటికి లబ్ధిదారులకు అందించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కూడా కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాగా గృహ నిర్మాణం పూర్తి అయిన లబ్ధిదారులకు గృహ స్వాదీన పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హౌసింగ్ ఈ.ఈ. శ్రీరామన్ రెడ్డి, డి.ఈ.రమణయ్య, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, లేఔట్స్ ఇంజినీర్లు సంతోష్ వినోద్, రాజేష్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు

## కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు నంది పత్రిక......** నగరంలోని కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహన రాకపోకలు సులభతరం చేయడమే లక్ష్యంగా అవసరమైన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటు చేసి వాటిని ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఆయన శివాజీ మహారాజ్ ఛత్రపతి (వై.జంక్షన్) కూడలిని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని కూడళ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కూడలిని రూ.54 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎస్ఈ రమణ మూర్తి, డిసిపి వెంకటరమణ, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిపిఈ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీల మెడలకు వచ్చు బిగిస్తున్న కూటమి ప్రభుత్వం




**ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు..**

**వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులను దూరం చేయడమే వి బి జి రామ్ బి రాంజీ బిల్లు ఉద్దేశం తక్షణమే ఉపసంహరించుకోవాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ డిమాండ్**

**బద్వేల్ ఫిబ్రవరి 03నంది పత్రిక :** దేశంలో రాష్ట్రంలో కరువు వలసలు ఆత్మహత్య నివారించడం కోసం అప్పటి యూపీఏ ప్రభుత్వంపై వామపక్షాల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేరు మార్చి ఉపాధి పనులు లేకుండా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని ప్రతి ఒక్కరూ దీని వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (దీఖవీఖ ) కడప జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ కోరారు మంగళవారం అట్లూరు మండల కేంద్రంలోని మద్దూరు హరిజనవాడలో జరిగిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంతాలలో వలసలు ఆత్మహత్యలు నివారించాలంటే ఉపాధి హామీ చట్టం కావాలని ఎన్నో పోరాటాలు ఆందోళనలు చేసిన ఫలితంగా 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకు వచ్చిందని ఈ పథకం ఆంధ్రప్రదేశ్లో అన్ని గ్రామాల్లో విస్తరించడంతో వ్యవసాయ కూలీలు కొంతమేరకు ఆనందంతో ఉండగా నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ గొప్పలు చెప్పుకుంటుందని గతంలో ఈ పథకానికి 90% నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదని నేడు 60 శాతం మాత్రమే నిధులు కేటాయించి 125 రోజులు పరిధిలో కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదం ఉందన్నారు గ్రామాలలో ఈ పథకం ద్వారా వారం రోజుల్లో పని చేసుకుంటే నోటి కాడికి ముద్దబోతున్నటువంటి తరుణంలో ఈ ప్రభుత్వం ఉపాధి చట్టానికి అనేక కొర్రులు పెట్టిందని గ్రామీణ వ్యవసాయ కూలీల మెడలకు ఉచ్చు బిగిస్తున్న రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రశ్నించడం లేదని 10% నిధులకే ఖర్చు చేయలేని ప్రభుత్వాలు నేను 40 శాతం నిధులు ఏ విధంగా ఇస్తారని ఇప్పటికే ఈ పథకంలో పనిచేసే ప్రాంతాలలో టెంటు గాని మజ్జిగ నీళ్లు గాని ఇవ్వడం లేదని కనీసం వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు పనిముట్లు కూడా ఇవ్వలేదన్నారు ప్రధానంగా అట్లూరు మండలంలోని మద్దూరు, చండువాయి వరికుంట్ల ఉప్పుటూరు గ్రామాలలో సరిగా పనులు కల్పించడం లేదన్నారు ఈ గ్రామాలలో నివసిస్తున్న దళితులకు ఏ ఒక్కరికి కూడా ఒక్క ఎకరం ప్రభుత్వ భూమి మూడు సెంట్లు ఇంటి స్థలం లేక చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ బంజరు భూములు ఉన్న అట్లూరు మండలంలో దళితుల చేతుల్లో మాత్రం భూములు లేకపోవడం బాధాకరమని దళితులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం పాలక ప్రభుత్వాలకు ఇష్టం లేదన్నారు ఎన్నికల వచ్చినప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే చేస్తూ ఈ వ్యవసాయ కూలీలను దళితులను విస్మరించడం రాజకీయ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు అందుకే రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ భూములను పేద దళితులకు పంచిపెడతామని ఆయన తెలిపారు అనంతరం మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా అట్లూరు గోపయ్య ప్రధాన కార్యదర్శిగా నాగరాజు సహాయ కార్యదర్శి ఉపాధ్యక్షులుగా నరసింహులు నరసయ్య మునయ్య తిరుపాలు తోపాటు 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సదస్సులో సిపిఐ మండల కార్యదర్శి అరవ శేషరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు ఏరియా ఇన్చార్జి పడిగే వెంకటరమణ పాల్గొన్నారు



## అంబేడ్కర్ బాలికల పాఠశాలపై ఫుడ్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**గోపవరం ఫిబ్రవరి 3 (నంది పత్రిక):** గోపవరం మండలం పరిధిలోని బాలికల అంబేడ్కర్ పాఠశాలను ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో భోజన పథకం నిర్వహణలో అనేక సమస్యలు ఉన్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. తనిఖీ సందర్భంగా వసతులు, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన ఆయన, లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. నిర్లక్ష్యం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో మరోసారి పాఠశాలను సందర్శించి పరిస్థితిని పునఃసమీక్షిస్తామని ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై రాజీ పడేది లేదని అన్నారు.



## రైతులకు యూరియా కొరత ఉండదు

### మండలంలో సరఫరా కొనసాగుతోంది : రవీంద్రారెడ్డి



**కాశినాయన ఫిబ్రవరి 3 (నంది పత్రిక):** కాశినాయన మండలంలోని రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి అధైర్యానికి లోనుకావాల్సిన అవసరం లేదని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రానికి యూరియా సరఫరా జరుగుతోందని, ప్రతి రైతుకు సరిపడా ఎరువు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రంపాడు రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అక్కడ 350 బస్తాల యూరియా నిల్వ ఉందని, బుధవారం మరో 350 బస్తాలు రానున్నట్లు చెప్పారు. మండలానికి అవసరమైనంత యూరియా నిల్వ ఉందని, రైతులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పోలిరెడ్డి పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 నంది పత్రిక** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ లోపు పోర్తి చేయాల్సిన పనులు ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల అనుసంధానం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.రాజు, ఎన్ఈసి సంస్థ జనరల్ మేనేజర్ అనురాగ్ సక్సెనా, సతీష్ కుమార్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం

## టిడిపి అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ

**కర్నూలు నంది పత్రిక....** 05-02-2026న జరుగనున్న కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి పార్టీ శ్రేణులకు టిడిపి అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ తెలియజేశారు.

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కర్నూలు పార్లమెంట్ నూతన కమిటీని ప్రకటించియున్నందున ఈ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తోపాటు కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమము, మరియు జిల్లా పార్టీ సమావేశం ఈ నెల తేది 05-02-2026న ఉదయం 10 గంటలకు కర్నూలు సిటీ, సుంకేసుల రోడ్డులో ఉన్నటువంటి యం.ఆర్.సి. కన్వెన్షన్ యందు నిర్వహించబడుతుందనీ ఈ కార్యక్రమ మునకు కర్నూలు జిల్లాకు చెందిన తెలుగుదేశంపార్టీ అన్నిస్థాయిల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావలసినదిగా కర్నూలు పార్లమెంట్



అధ్యక్షులు గుడిసెకృష్ణమ్మ తెలుగుదేశంపార్టీ శ్రేణులకు విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా వారు పత్రికల వారితో మాట్లాడుతూ 5వ తేదీన జరుగనున్న కార్యక్రమమునకు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన గౌరవనీయులైన రాష్ట్ర మంత్రివర్యులు టి.జి. భరత్ , యన్. యం.డి. ఫరూఖ్ గారు, బి.సి. జనార్ధన్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ , తెలుగుదేశం పార్టీ జోన్5 ఇన్చార్జీ, యం.యల్.సి. బీద రవిచంద్రయాదవ్ ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని, కనుక ఈ సమావేశమునకు కర్నూలు జిల్లాకు చెందిన తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్టీ నియోజకవర్గం ఇన్చార్జీలు, మాజీ మంత్రివర్యులు, పార్టీ పొలిట్యూరో సభ్యులు, రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుభంధకమిటీల సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, డి.సి.సి.బి., డి.సి. యం.యస్. నీటిసంఘాల ఛైర్మన్లు, వివిధ వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్లు, సభ్యులు, మండల, నగర, పట్టణ, పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కమిటీ సభ్యులు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, క్లిష్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, గ్రామస్థాయి కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, యం.పి.టి.సి. సభ్యులు, పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

# పెరుగుతున్న క్యాన్సర్ కేసులు



- అవగాహనతో అప్రమత్తంగా ఉండాలి
- అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం ఫిబ్రవరి 4
- ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుంది

డాక్టర్. జానకిరామ. ఎస్.జె

**కర్నూలు నంది పత్రిక......** అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం రోజున మనం ఒక చేదు నిజాన్ని తెలుసుకోవాలి. క్యాన్సర్ దేవుడి శాపం కాదు. చాలా సందర్భాల్లో అది మన ప్లేట్‌లోనే మొదలవుతుంది. నేడు కర్నూల్ వంటి పట్టణాల్లో కూడా శస్త్రచికిత్స వైద్యులు చూస్తున్న దృశ్యం భయంకరంగా మారుతోంది. కడుపు క్యాన్సర్, పెద్ద పేగు (కోలన్) క్యాన్సర్, చిన్న పేగు క్యాన్సర్‌లు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇవి ఇక పెద్ద నగరాలకే పరిమితం కావడం లేదు. 3040 ఏళ్ల వయసులోనే రోగులు ఆపరేషన్ థియేటర్‌కి చేరుతున్నారు. సరదా కోసం మనం పలు రకాల చిరుతిండ్లు తింటున్నం. ఊదహారణకు చికెన్ పకోడా, మిర్చి బజ్జీలు, నూనే వేయించిన పలురకలైన పదార్థాలు. డీప్ ఫ్రై చేయడం, అదే నూనెని మళ్లీ మళ్లీ వేడి చేయడమే అసలు ప్రమాదం. ఇలా పదే పదే వేడి చేసిన నూనెలో క్యాన్సర్‌కి కారణమయ్యే విషపదార్థాలు తయారవుతాయి. ఇవి కడుపు లోపలి పొరను నెమ్మదిగా దెబ్బతీస్తాయి. మొదట ఆసిడిటీ, గ్యాస్, అజీర్తిడ తరువాత పుండ్లుడ చివరికి క్యాన్సర్. వీకెండ్ ట్రీట్‌గా ఉన్న పకోడా, రోజువారీ అలవాటైతే శస్త్రచికిత్సకి టికెట్ అవుతుంది.

**ఆహార రంగులు:** ప్లేట్ మీద అందం లోపల ప్రమాదంరంగురంగుల స్వీట్స్, బేకరీ ఐటమ్స్, ఐస్‌క్రీమ్స్, ప్యాకేజ్డ్ స్నాక్స్డ ఈ కృత్రిమ ఆహార రంగులు పిల్లల్ని ఆకర్షిస్తాయి, కానీ పేగులకి శత్రువులు. ఈ రంగులు దీర్ఘకాలం తీసుకుంటే కడుపు, పేగులలో నిరంతర వాపు కలుగుతుంది. ఇది క్యాన్సర్‌కి దారి తీసే నిశ్శబ్ద మార్గం.

**ఫాస్ట్ ఫుడ్స్: సౌకర్యం పేరుతో ప్రమాదం** బర్గర్లు, నూడుల్స్, ఫ్రైడ్ చికెన్, షావర్మాలు, పిజ్జాలుడ ఈ ఫాస్ట్ ఫుడ్స్‌లో ఫైబర్ తక్కువ, ప్రిజర్వేటివ్స్ ఎక్కువ. ఫైబర్ లేకపోతే పేగుల కదలిక మందగిస్తుంది. విషపదార్థాలు ఎక్కువసేపు పేగుల గోడలతో అంటుకొని ఉంటాయి. అదే కోలన్ క్యాన్సర్‌కు అనుకూల వాతావరణం.

**రెడ్ మీట్: మితిమీరితే విషమే** ఎక్కువగా రెడ్ మీట్ తీసుకోవడం, ముఖ్యంగా ఫ్రై చేసి లేదా గ్రిల్ చేసి తినడం వల్ల క్యాన్సర్ కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. ఇవి నేరుగా పేగుల కణాలను దెబ్బతీస్తాయి. మితి తప్పితే ఆహారం కూడా ఆయుధమే. క్యాన్సర్ ఆపరేషన్ థియేటర్‌లో మొదలవదు

రోడ్డుపక్క చికెన్ పకోడాల్లోరంగురంగుల ఆహారాల్లో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లలోఅధిక రెడ్ మీట్ వినియోగంలోలక్షణాలను పట్టించుకోని నిర్లక్ష్యంలోశస్త్రచికిత్స వైద్యుడు క్యాన్సర్‌ను సృష్టించడు.

అది చాలా ఆలస్యంగా వచ్చినప్పుడు తొలగించడానికి ప్రయత్నిస్తాడు. వరల్డ్ క్యాన్సర్ డే సందేశంచాలా కడుపు మరియు పేగుల క్యాన్సర్‌లు నివారించవచ్చు. ఇంట్లో వండిన ఆహారం తినండి. ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించండి. ఆహార రంగులు, ఫాస్ట్ ఫుడ్స్ దూరం పెట్టండి. రెడ్ మీట్ మితంగా తీసుకోండి. కూరగాయలు, పండ్లు, ఫైబర్ ఎక్కువగా తీసుకోండి. లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకండి.

# ఫిబ్రవరి 4వ తేదీ కడప లో జరిగే రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

## రాయలసీమ విద్యార్థుల, యువజనల విద్య ఉపాధి హక్కులకై ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ కుమార్ పిలుపునిచ్చారు.

**కర్నూల్ నంది పత్రిక......**నగరంలో రాయలసీమ యూనివర్సిటీ నందు కరపత్రాలను విడుదల చేశారు, ఈ సందర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4 కడప నగరంలో యుటిఎఫ్ భవన్ నందు జరుగు రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య వక్తులుగా రాయలసీమ ఉద్యమ నేత భూమన్ , ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రాంకుమార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్, హరికృష్ణ హాజరవుతారని అన్నారు .తరతరాలుగా రాయలసీమ తీవ్ర కరువులకు గురవుతూనే ఉంది. దీనికి కారణం రాయలసీమ ప్రజలు వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో వెనుకబాటు గురవుతుందనీ అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రంలో 43 సంవత్సరాలు రాయలసీమ నాయకులే పరిపాలన సాగించాలని అన్నారు. కానీ రాయలసీమ ప్రాంతం కరువు కాటకాలకు గురైతుందని అన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 3267 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే రాయలసీమ జిల్లాల్లో 1311 మంది విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని అన్నారు. కరువు మూలంగా చదువుకున్న నిరుద్యోగ యువత పనులు లేక వారి శక్తి సామర్థ్యాలు నిర్వీర్యమైపోయాయని అన్నారు. రాయలసీమ విద్యార్థి యువజన విద్య ఉపాధి హక్కులకై రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని సాంకేతిక విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాయలసీమలో ఉన్న ఒక్కొక్క



యూనివర్సిటీకి 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని విభజన హామీల అమలు చేయాలని రాయలసీమ హక్కులకై రాయలసీమ సమగ్రభివృద్ధికై లక్ష కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రాయలసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యల హాజరైతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు అమర్, ఆనంద్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాల కోసం రైతులు తప్పులను సరి చేసుకోవాలి

## మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి

**మంత్రాలయం, న్యూస్ : -** పట్టాదారు పాస్ పుస్తకాల కోసం రైతులు తప్పులు సరి చేసుకోవాలని మంత్రాలయం తహశీల్దారు రమాదేవి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలోని సచివాలయంలో రైతులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రీ-సర్వే పూర్తి అయ్యిందని కావున రైతులకు ఆన్ లైన్ అడంగల్, వన్ బి, సర్వే నెంబర్, ఖాతా నెంబర్, ఎల్ పిఎం నెంబర్ లను కరెక్ట్ గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. రైతులకు సమస్యలు ఉంటే దరఖాస్తు రూపంలో తెలియజేయాలాన్నారు. ఆన్ లైన్ లో అన్ని వివరాలు నమోదు చేశాక రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ ఓ ఆనందు, టిడిపి నాయకులు బంద్రాళ్ల నంసింహులు, పోలిశివ, చిదానంద,బాలరాజు పాల్గొన్నారు.




# వాతావరణ పర్యవేక్షణకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**ఖచ్చితమైన, రియల్ టైమ్ వాతావరణ పర్యవేక్షణ కోసం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు నిరంతర డేటాను అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలోని ఏపీ ట్రాన్స్ కో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాన్ని (ఆటో) కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఆర్టీజిఎస్ కు అనుసంధానం అయ్యాయన్నారు. ఈ కేంద్రం ద్వారా వర్షపాతం, నేలలో తేమ, వాతావరణ పీడనం, గాలి, ఉష్ణోగ్రత వంటి వివరాలు ఆటోమేటిక్ గా ఆన్లైన్ లో నమోదు అవుతాయని తెలిపారు. తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి, వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడానికి సంబంధిత వాతావరణ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కేంద్రానికి సంబంధించిన యంత్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఓ భారతి, డివైఎస్ఓ భాస్కర్, రామాంజనేయులు, ఏ ఎస్ ఓ సరళ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి పేషెంట్ ట్రాలీలు విరాళం...

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు లోని ఆర్కా హాస్పిటల్ వారు 3 ట్రాలీలను, ఓమ్ని హాస్పిటల్ వారు 3 ట్రాలీలను ప్రభుత్వ సర్వజన వైద్యశాల కు విరాళం ఇవ్వడం జరిగింది. ఆక్సిజన్ ను ఉంచడానికి ఉపయోగ పడే విధంగా ఈ పేషెంట్ ట్రాలీలు ఉండడం విశేషం. వీటిని క్రిటికల్ కేర్ యూనిట్ లో




ఉపయోగిస్తామని అడిషనల్ డీఎంఈ మరియు ఆసుపత్రి సూపరిండెంట్ డా. వెంటకేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు , డా. వెంకట రమణ మరియు హాస్పిటల్ నోడల్ ఆఫీసర్స్ శివ బాల ,డా క్లింటన్ , ఆర్కా హాస్పిటల్ సీఈవో శ్రీనివాస్ తాంబే తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం

**కర్నూలు నంది పత్రిక...** ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇస్తామని ఆపద్దపు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ,ఫిబ్రవరి 7న కలుగొట్లలో జరిగే సభను అడ్డుకుంటామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె




శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు ఓ పత్రికా సమావేశంలో హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, సోమన్న లు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రత్యేక జాబ్ క్యాలెండర్ పిలుస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల పూర్తి చేస్తామని ఎన్నికల్లో తప్పుడు హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసి యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గొప్పలు చెప్పుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లెక్క వలసలు వెళ్లే పరిస్థితి నెలకుంది. చదువుకున్న యువత నోటిఫికేషనల్ల కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్స్ లో మగ్గుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్లు పరిశ్రామిక హబ్ లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ దాదాపు ₹6,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల హామీ జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి గుర్తు చేసేందుకు ఫిబ్రవరి 7న కలుగోట్లలో జరిగే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బేషన్న, నగర నాయకులు శ్రీకాంత్, అఖిల్, శివ, ప్రసాదు పాలొగొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రూ.50 వేల విలువైన ఎగ్ కార్ట్‌లను ఉచితంగా పంపిణీ.

## పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు.

**మర్రిపాడు ఫిబ్రవరి 03నంది పత్రిక :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రూ.50 వేల విలువైన ఎగ్ కార్ట్‌లను ఉచితంగా అందిస్తోంది. ఈ పథకం కింద ప్రతి మండలంలో ఒక ఎగ్ కార్ట్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి విడతలో 250 ఎగ్ కార్ట్‌లను పంపిణీ చేశారు, ఒక్కో కార్ట్ విలువ రూ.50 వేలు, ఇందులో రూ.35 వేలు కార్ట్ విలువ, రూ.15 వేలు గుడ్లతో వంటలు చేయడానికి అవసరమైన పరికరాలు ఉంటాయి. ఈ పథకం ద్వారా మహిళలు నెలకు రూ.20 వేల వరకు సంపాదించవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే, డ్వాక్రా సంఘాల లావాదేవీల కోసం 'మన డబ్బులు-మన లెక్కలు' అనే యాప్‌ను కూడా తీసుకురానున్నారు, దీని ద్వారా మహిళలు ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకోవచ్చు. ఈ లబ్ధిదారురాలుకి మర్రిపాడు మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయం వద్ద ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు చేతుల మీదుగా అందచేశారు.



# జాతీయ నులిపురుగుల దినోత్సవంపై దిశానిర్దేశం






## గ్రామీణ ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకం: డాక్టర్ వినయ్ కుమార్

**బద్వేల్, ఫిబ్రవరి 3 (నంది పత్రిక):** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె. వినయ్ కుమార్ అధ్యక్షతన ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డాక్టర్ జె. వినయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఆశా కార్యకర్త తమకు కేటాయించిన గ్రామాలలో మాతాశిశు సంరక్షణ, అంటువ్యాధుల నివారణ చర్యలు, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల సంరక్షణలో పోషకాహారం, రక్తహీనత రాకుండా చూడడంలో ఆశా కార్యకర్తల బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. అదే విధంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ, ప్రతి ఆశా కార్యకర్త ఆరోగ్య కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ప్రజల వరకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెల 17వ తేదీన జరగనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ప్రతి పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలలో విజయవంతంగా నిర్వహించాలని కోరారు. హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు కీటక జనిత వ్యాధుల నివారణలో పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో ఆశా కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె. వినయ్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యస్థంగా వచ్చిన జీఓ చెర నుండి ఎస్బిఐ కాలనీ సర్వేనెం 2299 వాసులను కాపాడండి

### తహశీల్దార్ వద్ద కాలనీ వాసుల మొరా.



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 3 ( నంది పత్రిక )** ఎస్బిఐ కాలనీ సర్వే నెం 2299లో పది, పదిహేను దశాబ్దాలుగా ప్రజలు స్థలాలు కొనుగోలు చేసి, మున్సిపాలిటీ అనుమతితో ఇండ్ల నిర్మాణలు చేసుకొని, ఇంటి కుళాయి పన్నులు చెల్లిస్తు ఉన్నారు. హటాత్తుగా 2018లో ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వక్ఫ్ ఆస్తులుగా ఏకపక్షంగా ప్రకటించింది. అప్పటి నుండి ఆస్తులు క్రయవిక్రయాలు జరుగకుండా నిలబడిపోయినాయి. గృహ వాసులు చాలా ఆందోళనకు గురి అవుతూ కలెక్టర్ కు విన్నవిస్తే అక్కడి నుండి మళ్ళీ తహశీల్దార్ కు విన్నవించుకోమన్నారు. 2299 సర్వే నెం వాసులు తామూ స్వయానా రాష్ట్ర మంత్రి ఫారూఖ్ ను కలిసిన తమ సమస్య పరిష్కారం కావడం లేదని తమకు ఆత్మహత్య సాదృశ్యంగా ఉందని అర్బన్ తహశీల్దార్ శ్రీనివాసులు వద్ద మొర పెట్టుకున్నారు. ఇంటి పట్టాలు, గృహ అనుమతి పత్రాలు , ఇంటి కుళాయి పన్ను రసీదులు తదితర డాక్యూమెంట్లు వెరిఫికేషన్ నిమిత్తం సమర్పించారు. జీఓ ఎంఎస్ నెం 310/26.07.2023 ప్రకారం 2299పై ఉన్న ఆంక్షలు తొలగించే అవకాశమున్న అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని, నంద్యాలలో తమకు న్యాయం జరుగక పోతే అందరు ముఖ్యమంత్రి ప్రజాదర్బార్ కు వెళ్ళటానికి సిద్ధం అవుతున్నట్లు చర్చించుకున్నారు. తహాశీల్దార్ ను కలిసిన వారిలో షేక్ అబ్దుల్ సమద్, ఎస్పి బాషా, షేక్ మగ్బూల్, రేడియో బాషా, శ్రీనివాసులు, సతీష్, రమణ, హూసేన్, ఖాదర్ బాషా, నాగ శేషు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయంలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులు ముఖాముఖి.



**నందికొట్కూరు ఫిబ్రవరి 3( నంది పత్రిక )** వ్యవసాయంలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించినట్లయితే వ్యవసాయ పంట నుండి నాణ్యమైన దిగుబడి రైతు సాధించగలుగుతారని, పంట మార్పిడి నాణ్యమైన విత్తనాల వాడకం లో రైతు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పంటల రక్షణ కోసం సకాలంలో విత్తడం, సమతుల్య ఎరువులు వాడకం , ముందుగానే తెగులను గుర్తించినప్పుడే రైతు లాభసాటి పంటలను పండించుకోవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పిడి ఆత్మ శ్రీలత , ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సుజాత లు రైతులకు సూచించారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని అగ్రికల్చర్ ల్యాబ్ లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ( ఆత్మ) వారి ఆధ్వర్యంలో నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ అధ్యక్షతన శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ ములో రైతులు పాటించాల్సిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను శాస్త్రవేత్తలు మరియు వ్యవసాది కారులు రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం కల్పిస్తున్న పలు కార్యక్రమా లపై ఏడిఏ ఏం గిరీష్, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఆన్లైన్ కార్యక్రమాలపై రైతుల ప్రత్యేక గుర్తింపు సంఖ్యా రిజిస్ట్రేషన్, ఈ పంట నమోదు చేసుకోవడానికి ఏపీ ఎయిమ్స్ క్రాఫ్ట్ బుకింగ్ యాప్ గురించి, వివిధ పంటల క్రాప్ స్టేజి గురించి పంటల యాజమాన్యం గురించి పలు అంశాలపై సుదీర్ఘంగా రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కిసాన్ డ్రోన్స్ పనితీరు వాటి ఉపయోగాలు పై వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిధిలోని వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, మరియు రైతులు పాల్గొన్నారు.



## పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు

### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం

### అప్పటికి చెల్లించకపోతే కుళాయి కనెక్షన్ కట్



**కర్నూలు నంది పత్రిక.....** నగరంలో ఏడాదికి పైగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నోడల్ అధికారులు, రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పన్ను ఎగవేతను అరికట్టి ఆదాయ వనరులను బలోపేతం చేయడం లక్ష్యంగా బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్నప్పటికీ నిర్దిష్ట గడువులోగా బకాయిలు చెల్లించని పక్షంలో కుళాయి కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్నులు సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్, డిఈఈలు పవన్, క్రిష్ణలత, నరేష్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోద దాయకంగా ఉందని హర్షం వ్యక్తం చేసిన బేతంచెర్ల బిజెపి నాయకులు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 3 ( నందిపత్రిక).** బేతంచెర్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బేతంచెర్ల మండలాధ్యక్షుడు దాదకల్ ఆంజనేయులు, టౌన్ అధ్యక్షుడు అశ్వర్ధ నారాయణ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొరకు, కేంద్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి 15వందల కోట్లు, పోలవరం నిర్మాణానికి 3వేల 3 వందల కోట్ల రూపాయల నిధులు కేటాయించి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రెండు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లు అనుసంధానం చేస్తూ, అలానే దేశ ప్రజలకు ఆదాయ పన్ను స్లాబ్ రేట్లు తగ్గిస్తూ,అందరి అభివృద్ధికి తోడ్పడుతుంద నితెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ నంది పల్లె నారాయణ ప్రధాన కార్యదర్శులు రవి శంకర్ నాయుడు, లక్ష్మీ నారాయణ ఉపాధ్యక్షుడు కోట్ల హరికృష్ణ, కార్యదర్శి ఎం.ఎన్.రాజు, ఉపాధ్యక్షుడు వెంకట కృష్ణ, బిజెపి యువ నాయకులు మోహన్ రావు, అరుణ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొని కేంద్ర బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం మండలాధ్యక్షుడుకి కొత్తగా పార్టీలో చేరిన ఉపేంద్ర మోహన్ రావు, అరుణ్ కుమార్ సత్కరించారు.



## ఏడవ తేదీలోగా 80 శాతం ఇంటి పన్ను వసూలు చేయాల్సిందే!

### 7న పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ రాక?

**బండి ఆత్మ కూరు నందిపత్రిక ఫిబ్రవరి 3 :** గ్రామీణ ప్రాంతాలలో ఇంటి పన్ను వసూళ్లకు గాను పంచాయతీ కార్యదర్శులను సంబంధిత అధికారులు పరుగులు పెట్టిస్తున్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటి పన్నులు వసూలు చేయకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులు సున్నితంగా హెచ్చరికలు జారీ చేస్తూ ఉన్నారు. మండల స్థాయి అధికారులు మొదలుకొని డివిజన్ స్థాయి అధికారులు సైతం గ్రామపంచాయితీలను సందర్శించి ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలని సూచిస్తున్నారు. నాలుగు రోజులక్రితమే ఆత్మకూరు డీల్ డి వో అన్వరా బేగం బి. కోడూరు గ్రామాన్ని సందర్శించారు. ఫిబ్రవరి 15వ తేదీ లోగా ఇంటి పన్ను వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తాజాగా జిల్లా పంచాయతి అధికారి లలితాబాయ్ మంగళవారం డిప్యూటీ ఎంపీడీఓ లతో టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఇంటి పన్ను వసూళ్లలో వెనకబడ్డ పంచాయతీ లను గుర్తించి, వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 7వ తేదీ లోగా 80 శాతం వసూలు చేసి తీరాల్సిందే నంటూ ఆర్డర్ వేసినట్లుగా తెలుస్తుంది. ఈ నెల 7న రాష్ట్ర పంచాయతీ రాజ్ అసిస్టెంట్ కమిషనర్ నంద్యాల జిల్లాకు వస్తున్నట్లుగా సమాచారం. నంద్యాల జిల్లాలో మంగళవారం నాటికి 45.6శాతం పన్ను వసూలు అయినట్లుగా సమాచారం. అసిస్టెంట్ కమిషనర్ నంద్యాలకు వచ్చేనాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు పన్ను వసూళ్లు చేయాలని కార్యదర్శులందరిని గట్టిగా జిల్లా పంచాయతి అధికారి టెలికాన్ఫరెన్స్ లో హెచ్చరించినట్లు సమాచారం. బండిఆత్మకూరు మండలంలో పరమటూరు, రామాపురం, లింగాపురం, కాకనూరు, బి కోడూరు గ్రామ పంచాయతీలు ఇంటిపన్ను వసూళ్లలో 50శాతం లక్ష్యానికి చేరువలో ఉన్నాయి. రామాపురం గ్రామ పంచాయతీ 60.19శాతం అగ్రస్థానంలో ఉంది. వసూళ్లలో ఈర్నపాడు 7.2 శాతం, కడమలకాలువ పంచాయతీ 11.8శాతం కాగా, నారాయణాపురం పంచాయతీ 25.7శాతంలో ఉంది. ఈర్నపాడు, కడమలకాలువ గ్రామ పంచాయతీలకు, రెండు నెలల కాలం నుండి రెగ్యులర్ కార్యదర్శులు లేరు. రెండు గ్రామ పంచాయతీల కార్యదర్శులు పదోన్నతిపై బదలి అయి వెళ్లిపోయారు. అప్పటినుండి రెండు గ్రామాలకు ఇంచార్జీలే పని చేస్తున్నారు. ఈ కారణంగా ఈర్నపాడు, కడమలకాలువ, గ్రామాలలో పన్ను వసూళ్లు చేయడం కష్టసాధ్యంగా మారుతూవుంది.

## చెట్నెహాళ్ళి లో రూ. 10 లక్షల తో సీసీరోడ్లు



**మంత్రాలయం , న్యూస్ :-** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహాళ్ళి గ్రామంలోని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రూ. 10 లక్షల తో సీసీరోడ్లు నిర్మాణ పనులను మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్జీఎస్ నిధులతో గ్రామంలోని ఈడిగా ఉసేన్ ప్ప ఇంటి దగ్గర నుంచి చిన్న తాత రామాంజీనేయులు ఇంటి వరకు రూ. 5 లక్షల , మరో రూ. 5లక్షల తో ఎంపిపి స్కూల్ నుంచి గ్రామ చావిడి వరకు సీసీరోడ్లు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ శీను , టీడీపీ నాయకులు డీలర్ గోపాల్ , వెంకటరాముగౌడ్ , కురువ జయన్న , ఈడిగా ఉసేనప్ప , తదితరులు ఉన్నారు.

## అనాథలకు సాయం చేస్తే భగవంతునికి సేవచేసినట్లే

### బూదూరు వైసిపి నేత మినిగి బుజ్జిగ జక్కయ్య

### అనాథ ఆశ్రమానికి రూ. 20,000 ఆర్థికసాయం



**మంత్రాలయం, న్యూస్** సమాజంలో ఉన్న అనాథలకు సాయంచేస్తే ఆభగవంతునికి సేవ చేసినట్టే అని బూదురు గ్రామ వైసిపి నేత మినిగి బుజ్జిగ జక్కయ్య అన్నారు. మంగళవారం ఆయన బూదూరు స్వగృహంలో ఎమ్మిగనూరులో ఉన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అనాథ ఆశ్రమానికి రూ. 20,000 ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు సాయంచేస్తే ఆ భగవంతుడు మన కుటుంబాలకు మేలులు చేస్తాడన్నారు. రబోయే కాలంలో తనాశక్తి మేరకు మేరకు సహాయం చేస్తానని అన్నారు. ఇలాంటి సేవ చేసే వారిని ప్రోత్సహించాలన్నారు. ఎమ్మిగనూరులోని పూలే అంబేద్కర్ సొసైటీ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, సొసైటీ అధ్యక్షురాలు ప్రతిభా భారతి,సాతర్ల ప్రసాద్ కదిరి కోట సుందర్రాజు సామేల్,లకు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జక్కయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## 14న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును.



**కర్నూలు నంది పత్రిక....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి వచ్చేనెల మార్చి 14, 2026 న ఉమ్మడి జిల్లాల లోని అన్ని కోర్టు ప్రాంగణముల నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును అని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ సంబంధమైన కేసులు,భూ సేకరణ కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, మున్సిపల్ టాక్స్ కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి. కబర్ధి ఆదేశాల మేరకు ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాలలో గల అన్ని కోర్టుల నందు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షి దారులు తమ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లలో రాజీపూర్వకంగా పరిష్కరించుకోగలరని కోరారు. ముఖ్యంగా 10 సంవత్సరాల పైన పెండింగ్ లో గల సివిల్ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లలో పరిష్కరించుకోవాల్సిందిగా కక్షి దారులను కోరారు.

# చలో పోతిరెడ్డిపాడును విజవంతం చేద్దాం

## వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి



**కొత్తపల్లి – నంది పత్రిక :** రేపు జూపాడుబంగ్లా మండలంలోని పోతిరెడ్డి పాడు వద్ద వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో చలో పోతిరెడ్డిపాడు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ హాయంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు రాయలసీమ లిఫ్ట్ స్కీం ను చేపట్టిందన్నారు. అయితే టీడీపీ ప్రభుత్వం ఆ స్కీంను నిలిపి వేసి రాయలసీమకు రైతుల తీరని ద్రోహం చేస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ స్కీంను పూర్తిచేసి రైతులను ఆదుకోవాలన్నారు. రాయలసీమ లిఫ్ట్ స్కీం నిలిపివేతను వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్ధరెడ్డి, నియోజకవర్గ సమన్వకర్త ధార సుధీర్ ఆధ్వర్యంలో 5 వతేదిన నిర్వహించే చలో పోతిరెడ్డి పాడు కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ భాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరమ్ నియోజకవర్గ ఇన్చార్జి నారాయణరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి, మండల వైఎస్సార్సీపీ జోనల్ సెక్రటరీ మునిరంగ, క్రిష్టియన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు పరశురాముడు, వైఎస్సార్సీపీ నాయకులు రవీంద్రరెడ్డి, రామిరెడ్డి, రమేష్బాబు, నాగన్న, మొల్ల బాషా, నాగార్జునరెడ్డి, యేసేపు, రత్నాకర్, రామలింగారెడ్డి, స్వాములు, పాల్గొన్నారు.

## చలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పోస్టర్ల ను విడుదల చేసిన వైసిపి నాయకులు



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి :3 :(నంది పత్రిక )** ఈనెల 5 న చలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను జూపాడు బంగ్లా మండల వైసీపీ నాయకులు మంగళవారం సంత మార్కెట్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట పోస్టర్ల ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి పోచా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈనెల 5 న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద రైతులతో కలిసి నిరసన సభ నిర్వహించాలని రాష్ట్ర వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జ్ డా : ధారా సుధీర్ లు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. సభకు వైసిపి పార్టీ రాయలసీమ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరులు హాజరవుతున్నారని కావున ఈ ప్రాంత రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు తోకల కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు విజయకుమార్, మోహన్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వైవి రమణ, కోసిక తరుణ్ కుమార్ రెడ్డి,హుస్సేన్,నరసింహ యాదవ్, నక్క మల్లయ్య,శ్రీనివాసరెడ్డి,రాముడు,అజీమ్, దినేష్,సురేష్,వీరశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైవిద్యాన్ని గౌరవించేది హిందూ జీవనమే

### - డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.





**కొత్తపల్లి –నంది పత్రిక :** హిందూ జీవనవిధానంలో మాత్రమే వైవిద్యాన్ని గౌరవించే సంస్కృతి కనిపిస్తుందని, అందుకే ఏ ఆరాధనా పద్ధతులనుగానీ, ఏ ఆచార వ్యవహారాలనుగానీ తూలనాడదని, హిందూ జీవన విధానానికి దూరమైనవారిలో ఇవి కొరవడతాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, వీరాపురం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలన వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మప్రచారకులు శ్రీ స్వాత్మానందస్వామీజీ శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు సోముల కృష్ణారెడ్డి, భక్తమండలి సభ్యులు ఎస్. నారాయణ రెడ్డి, శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, రామిరెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్ రెడ్డి, మల్లారెడ్డి, సోముల లక్ష్మీశ్వరమ్మ, లక్ష్మీదేవి, గీతా ప్రచారకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి :సి ఐ టి యు



**కొత్తపల్లి :** ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం కొత్తపల్లి మండల కార్యదర్శి కే దినేష్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మండల పీహెచ్సీ డాక్టర్ దీపరాణి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు అన్నారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోట్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని ఆశలను కార్మికులుగా గుర్తించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని ఏజెన్సీలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశలుగా మార్పు చేయాలని సమాన వేతనం సౌకర్యాలు కల్పించాలని అన్ని రకాల సెలవులు ఇవ్వాలని దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఫెడరేషన్ పిలుపులో భాగంగా ఈనెల 12వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన ఏ ఈ దినేష్ ను అభినందించిన మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి.



**నందికొట్కూరు ఫిబ్రవరి 3( నంది పత్రిక)** మున్సిపల్ పరిపాలక సంఘం కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న బి దినేష్ కుమార్ కు విధి నిర్వహణలో అతను చేసిన ఉత్తమ సేవలకు రిపబ్లిక్ డే వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం నందు కమిషనర్ వెంకటరామిరెడ్డి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకున్న ఏ ఈ దినేష్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో అసిస్టెంట్ ఇంజనీర్ పురపాలకలో ఉత్తమ సేవలు అందించిన ఏఈ దినేష్ కుమార్ కు గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం అభినందించదగిన విషయం అన్నారు. ప్రతి ఒక్కరికి ఏ ఈ దినేష్ ఆదర్శప్రాయమైన ఉద్యోగిగా నిలవడం నందికొట్కూరు పురపాలక సంఘంలో గర్వకారణం అన్నారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో నిబద్ధతతో ఉత్తమ సేవలు అందించాలని మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు.

## రుద్రవరంలో నందిపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నంది పత్రిక):** సత్యానికి నిలువుటద్దంలా, ప్రజా పక్షపాతిగా అనతి కాలంలోనే తెలుగు పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న "నందిపత్రిక" 2026 నూతన క్యాలెండర్‌ను రుద్రవరం మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం పెద్దలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం వెంకట రంగనాయకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజానికి నందిపత్రిక కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని, నిరంతరం ప్రజల గొంతుకగా ఉంటూ సామాజిక చైతన్యాన్ని నింపుతోందని, పత్రికా విలువలను కాపాడుతూ, సమాజ హితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నందిపత్రిక మరిన్ని శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా రుద్రవరం ప్రతినిధి పి.వి. సురేంద్ర తన చురుకైన పాత్రికేయ వృత్తితో అతి తక్కువ కాలంలోనే విశేష గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంకదారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు మరియు టీడీపీ నాయకులు అల్లడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్ కు వినతిపత్రం అందజేసిన ము స్లీం వేల్ఫేర్ కమిటినాయకులు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 3 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణ శివారులో కొలుముల పల్లె రహదారిలో ఉన్న ముస్లీముల స్మశాన వాటిక లోకి, రాత్రి వేళలలో జంతువులు వస్తున్నాయని అందువల్ల కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని, ముస్లీం వెల్ఫేర్ కమిటి సభ్యులు బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ డి. హరిప్రసాద్ కు వినతి పత్రంను మంగళవారం నాడు అందజేశారు. కార్యక్రమం లో షేక్షావలి, సద్దాం, జుబేర్ తదితరులు కలరు.

## భారత్ , అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరటం పై ఎంపీ హర్షం



**కర్నూలు నంది పత్రిక......** భారత్ , అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరటం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీ లో ఉన్న అయన, ఒక ప్రకటన ద్వారా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడంలో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రదర్శించిన దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, నిబద్ధతకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ ఒప్పందం భారత్ అమెరికా ఆర్థిక భాగస్వామ్యంలో కొత్త యుగానికి నాంది పలుకుతుందన్నారు..ట్రంప్ భారతీయ వస్తువులపై సుంకాలను ఏకంగా 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం దేశ ఆర్థిక రంగానికి శుభపరిణామం అన్నారు. ఈ ఒప్పందం ద్వారా దేశ జీడీపీ వృద్ధి రేటు పుంజుకోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల నుంచి ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొత్త చట్టాలపై అవగాహన



**బండిఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 3:** కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ సదస్సులను నిర్వహిస్తూవుంది. ఈ క్రమంలో మంగళవారం బండిఆత్మకూరులో ఎస్ ఐ జగన్ మోహన్ అవగాహన సదస్సును నిర్వహించారు. 2024 జులై 1నుండి భారతీయ న్యాయ సంహిత అమలు లోకి వచ్చిందని ప్రజలకు వివరించారు. భారతీయ న్యాయ సంహిత అనేది భారతదేశ చట్టానన్ని ఆధునీకరిస్తూ పౌరులకు మెరుగయిన, వేగవంతమైన న్యాయం అందించాల్లన్నదే దీని యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. 2024 కంటే ముందు ఇండియన్ పీనల్ కొడ్ లో 511 సెక్షన్లు ఉండేవని, భారతీయ న్యాయ సంహిత అమలులోకి వచ్చిన తరువాత వాటిని 358 వరకు కుదించారని ఎస్ ఐ ప్రజలకు వివరించారు. సమాజంలో సహజంగా జరుగుతున్న వాటికే ప్రాధాన్యత కల్పించి, మిగతా చట్టాలను తొలగించడం జరిగిందని అన్నారు. అనంతరం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, చీటింగ్ సంఘటనలను గురించి ప్రజలకు వివరించారు.

## శ్రీశైల జలాల్లో రాయలసీమ కు జరుగుతున్న అన్యాయం పై వైసీపీ ఛలో పోతిరెడ్డిపాడు



**బనగానపల్లె జనవరి 3నందిపత్రిక** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఫిబ్రవరి 5వ తేదీన చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మంగళవారం బనగానపల్లె పట్టణ వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు చలో పోతిరెడ్డిపాడు పోస్టర్ ను అయన విడుదల చేశారు. కార్యక్రమం లో సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బివి నాగార్జున రెడ్డి, డి చిన్నబాబు, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,శ్రీనివాస నాయక్, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, గులాంనబీ రఘు రెడ్డి, గుంజల పాడు సేనా రెడ్డి, రామసుబ్బారెడ్డి, పలుకూరు జన్జన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం జలాల్లో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదని 800 అడుగుల వద్దనుండే విద్యుత్ ఉత్పత్తి పేరుతో తెలంగాణ నీటిని తరలించకపోతున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఓటుకు నోటు కోసమే రాయలసీమ ప్రాంతాన్ని తాకట్టు పెట్టారని ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని చెప్పారు. రాయలసీమ ప్రాంతానికి ఇంత అన్యాయం జరుగుతుంటే రాయలసీమ ప్రాంత మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు. రాయలసీమ ప్రాంత అన్యాయాన్ని గుర్తించి 800 అడుగుల వద్దనే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని,3000 కోట్ల రూపాయలతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన అపర భగీరథుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డని అన్నారు.80 శాతం పనులను నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి చేసారని కేవలం 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ద్వజమెత్తారు. రాయలసీమ ప్రాంతనికి జరుగుతున్న అన్యాయం పై వైఎస్ఆర్సిపి పార్టీ ఉద్యమం ద్వారా ప్రజల్లోకి వెళతాం అని పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా పోతిరెడ్డిపాడు కు వెళ్లి తీరుతాం రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్ఆర్సిపి తరుపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం అని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రంపై ఆకస్మిక తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 3 (నంది పత్రిక)** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని గిరి నగర్1 అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న బియ్యం, పప్పు, నూనె, పాలు, కోడి గుడ్ల నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడీ రికార్డులు, పిల్లల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ప్రీస్కూల్ సిలబస్ అమలు తీరును పర్యవేక్షించారు. చిన్నారులకు వయస్సుకు తగ్గ బరువు ఉండేలా పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. కేంద్రంతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోజువారీ హాజరును పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్రాలకు సరఫరా అయ్యే నిత్యావసర సరుకుల నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు, మండల అధికారులు తదితరులు



# వైసిపి నేతలపై అసత్య ప్రచారాలు చేసే టిడిపి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై కి ఫిర్యాదు చేసిన వైసీపీ



నందికొట్కూరు ఫిబ్రవరి 3 (నంది పత్రిక ) కల్తి నెయ్యి అంశంపై సిట్ చార్జర్ షీట్ కు విరుద్ధంగా , మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి, మరియు భూమన కరుణాకర్ రెడ్డిలతో కూడిన ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న టిడిపి నాయకులు మరియు కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం నందికొట్కూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సుధీర్ ధార వైసీపీ నాయకులతో కలిసి ఎస్సై చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధార మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని వదిలేసి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వ కుట్టిల పాలనను వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు నిర్బంధాలు పెట్టడం రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గపాలనాన్ని విమర్శించారు. కల్తీ నెయ్యి అంశం ఘటనలో సిట్ చార్జి సీటుకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వ పాలకులు వ్యవహరించడమే కాకుండా వైసీపీ నేతల పైన అసత్య ప్రచారాలు చేస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రయత్నిస్తున్నారన్నారు. తప్పులను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దురాగతాలకు పాలపాడుతూ మాజీమంత్రి అంబటి రాంబాబు, జోగి రమేష్ నాయకుల ఇళ్లపై దాడికి పాలు పడితే శాంతిభద్రత కాపాడాల్సిన పోలీసులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తిరుమల లడ్డులో జంతువు కలవలేదని సీట్ చెప్తే, చంద్రబాబు యూ టర్న్ తీసుకొని వైసీపీ నేతల పై దాడులకు పాల్పడం సిగ్గు చేటు అన్నారు. సనాతన ధర్మం అంటూ తిరుగుతున్న పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిసి కోట్లాదిమంది హిందూ ప్రజల మనోభావాలు దెబ్బతీశారని ఆ భగవంతుడే వారికి తగిన విధంగా బుద్ధి చెపుతారని , ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణ అధ్యక్షులు మన్సూర్, వైసిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు అబ్దుల్ జబ్బార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి,కౌన్సిలర్ షేక్ నాయక్, రాహుఫ్, అల్లూరి కృష్ణ,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు, శాతనకోట కూడా సర్పంచ్ జనార్ధన్ గౌడ్, వైసీపీ విద్యార్థి యువత రాష్ట్ర నాయకులు మాధురి గౌడ్, పట్టణ యూత్ నాయకులు లడ్డు, రైతు సంఘం నాయకులు బాబు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించిన దేవదాయ కమిషనర్



శ్రీశైలం ఫిబ్రవరి 03(నంది పత్రిక) దేవస్థానం అన్ని విభాగాల యూనిట్ అధికారులు, సిబ్బంది అందరు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని దేవదాయశాఖ కమిషనర్ శ్రీ కె.రామచంద్రమోహన్ అన్నారు. ఫిబ్రవరి 8వ తేదీనుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడు కూడా పూర్తి సంతృప్తితో తిరిగివెళ్ళే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన రాత్రి శ్రీభ్రమరాంబా అతిథిగృహంలో దేవస్థాన యూనిట్ అధికారుల మరియు పర్యవేక్షకులతో కమిషనరు వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశంలో ముందుగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు విభాగాలవారిగా చేపట్టిన ఆయా ఉత్సవాల ఏర్పాట్లను కమిషనరు వారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషనరు వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు జిల్లా యంత్రాంగం వారి సహాయ సహకారాలతో ఆయా ఏర్పాట్లన్నింటిని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే రూపొందించుకున్న ప్రణాళికలను అనుసరించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ సంవత్సరం భక్తులరద్దీ అధికంగా ఉండేఅవకాశం ఉందన్నారు. ముఖ్యంగా క్యూలైన్లీ కూడా దృఢంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్యూలైన్లలోని అన్నిచోట్ల కూడా అత్యవసర ద్వారాలు ఉండాలన్నారు. అత్యవసరద్వారాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా వాటికి ప్రత్యేకంగా ఎర్రటి రంగును వేయాలన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా వుండేందుకకు దేవస్థాన ప్రసార వ్యవస్థ ద్వార ఎప్పటికప్పుడు మైకు ద్వారా సమాచారాన్ని తెలియజేస్తుండాలన్నారు. ఈ సమాచారాన్ని తెలుగుతో పాటు కన్నడ, హింది, ఇంగ్లీష్ భాషలలో కూడా ఉండాలన్నారు. భక్తుల సహాయార్థం ఏర్పాటు చేసే సహాయ కేంద్రాలలో ఉన్న స్వచ్ఛందసేవకులు భక్తులు అడిగే సమాచారాన్ని వివరంగా తెలియజేసేవిధంగా సంబంధిత సిబ్బంది పర్యవేక్షిస్తుం డాలన్నారు. భక్తులకు సమాచారం తెలిసేవిధంగా అవసం మైన మేరకు సూచికబోర్డుల ఏర్పాటు ఉండాలన్నారు. ఈ బోర్డులలో తెలుగుతో పాటు కన్నడ, హింది, ఇంగ్లీష్ భాలలో



కూడా ఉండాన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు ఉచితంగా శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శంన టికెట్లు పొందేందుకు వీలుగా వాటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా లడ్డు ప్రసాదం టికెట్లను కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్నారు క్యూలైన్ల నిర్వహణ, క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, మంచినీటి అందజేత, అన్నప్రసాద వితరణ మొదలైన విధులకు శివసేవకుల సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. క్షేత్రంలో మంచినీటిసరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ పట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. శౌచాలయాల శుభ్రత పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా పర్యవేక్షకస్థాయి అధికారిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# అమెరికా టారిఫ్ తగ్గింపు ఆక్వా రంగానికి శుభవార్త

**25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**టారిఫ్ తగ్గింపుతో రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం**

**ఫ్రోజెన్ ష్రింప్ సహా సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం**

**యూరోప్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు స్థిరంగా కొనసాగుతున్న ఎగుమతులు**

**రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి అచ్చెన్న**

అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3: నంది పత్రిక అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. గతంలో 25 శాతం టారిఫ్‌కు అదనంగా శిక్షాత్మక టారిఫ్‌లతో కలిపి మొత్తం 5058 శాతం వరకు టారిఫ్ భారం పడటంతో, 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో అమెరికాకు భారతదేశం నుంచి జరిగే సముద్ర ఆహార ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యంగా అమెరికాకు ప్రధానంగా ఎగుమతి అయ్యే ఫ్రోజెన్ ష్రింప్ ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా ప్రభావితమైందన్నారు. టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తుల పోటీ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని, నిలిచిపోయిన కొత్త ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతూ, బాండెడ్ గోదాముల్లో నిల్వ ఉన్న సరుకును విడుదల చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే నెలల్లో అమెరికాకు సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, 202526 రెండో అర్ధభాగంలో ఎగుమతులు టారిఫ్‌కు ముందు ఉన్న స్థాయికి చేరుకునే అవకాశముందని చెప్పారు. ఈ పరిణామంతో సముద్ర ఆహార ప్రాసెసింగ్ రంగంలోని లాభ మార్జిన్లు కూడా మెరుగవుతాయని, అధిక టారిఫ్ కాలంలో 55.5 శాతానికి తగ్గిన ప్రాసెసర్ల మార్జిన్లు టారిఫ్ తగ్గింపు అనంతరం తిరిగి 78 శాతం స్థాయికి చేరే అవకాశముందన్నారు. కేంద్ర బడ్జెట్ - 2026లో సముద్ర ఆహార ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్స్‌పై కల్పించిన డ్యూటీ రాయితీలు ఈ రంగానికి అదనపు మద్దతును అందించనున్నాయని తెలిపారు. అమెరికా మార్కెట్ పునరుద్ధరణతో పాటు యూరోపియన్ యూనియన్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు భారతీయ సముద్ర ఆహార ఎగుమతులు కూడా స్థిరంగా కొనసాగుతున్నాయని, 202526 ప్రారంభంలో ష్రింప్ ఎగుమతుల్లో అమెరికేతర మార్కెట్ల వాటా సుమారు 57 శాతానికి చేరడం మార్కెట్ విభిన్నీకరణకు నిదర్శనమని అన్నారు. దేశంలో సముద్ర ఆహార ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఈ టారిఫ్ తగ్గింపు వరంగా మారుతుందని, ఎగుమతుల పునరుద్ధరణతో రాష్ట్రంలోని మత్స్య, ఆక్వా రంగాల్లో రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, స్థూల విలువ జోడింపు (+వా) కూడా మెరుగుపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పూజుణా అంచనాల ప్రకారం 202526 లో దేశవ్యాప్తంగా మొత్తం సముద్ర ఆహార ఎగుమతులు 1415 లక్షల మెట్రిక్ టన్నులకు చేరే అవకాశముందని పేర్కొంటూ, మొత్తం మీద అమెరికా టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడం భారతీయ సముద్ర ఆహార ఎగుమతుల పునరుద్ధరణకు, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యరంగం స్థిరమైన అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని తెలిపారు.



# చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా



బనగానపల్లె ఫిబ్రవరి 3 నందిపత్రిక నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి సత్య సాయి జిల్లా, ధర్మవరం వాస్తవ్యులు బద్దీల శ్రీకాంత్ ధర్మపత్ని అరుణ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ. 25,116 చందాను మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ పి.వి.నాగార్జున రెడ్డి ,డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి గ సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

# కొలుములపల్లె లో వన్నూరు వలి స్వామి ఉరుసు.



బేతంచెర్ల ఫిబ్రవరి 3 ( నంది పత్రిక ). బేతంచెర్ల మండలం కొలుములపల్లె గ్రామములో వెలసిఉన్న శ్రీ వన్నూరు వలి స్వామి దర్గా ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 5 వతేది గురువారం గంధం 6 వతేది శుక్రవారం స్వామి వారికి జెండాలు సమర్పించే కార్యక్రమం తోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగునని దర్గా కమిటి సభ్యుడు ముల్లా వన్నూరు బాష తెలిపారు. పురాతన కాలం నుండి గ్రామ ప్రజలు కుల మతాలకు అతీతంగా ఈ దర్గా ఉరుసు ఉత్సావాలు జరుపు కొనుట ఆనవాయితీగా వస్తున్నది. మత సామ రస్యానికి ఈ దర్గా వేడుకలు ప్రతీక గా నిలుస్తున్నాయి.

# అనారోగ్య భాదితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బనగానపల్లె ఫిబ్రవరి 3నందిపత్రిక నంద్యాల శాంతిరాం ఆసుపత్రిలో సంజామల మండలం కమలపురి గ్రామ మాజీ సర్పంచ్ తులసిరెడ్డి కుమారుడు అనారోగ్య కారణంతో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# రైతుల పొలాలలో మట్టి నమూనాలు అవగాహన సదస్సు

**- మండలం వ్యవసాయ అధికారిని ఆమిరున్నిసా బేగం**




కొత్తపల్లి - నంది పత్రిక : ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల పొలాలలో మట్టి నమూనాలు తీసుకోవాలని ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారుమంగళవారం ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి మండల కార్యాలయంలో మట్టి నమూనా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాలను ఏ విధంగా తీయాలి అని ప్రదర్శించి చూపించడం జరిగింది.మట్టి నమూనాలు సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి యొక్క ఉపయోగాలు తెలియజేశారుఅనశీతరం పంటలను పరిశీలించి సస్య రక్షణ చర్యలు రైతులు తీసుకోవాలన్నారు మినుము మరియు నువ్వుల పంటల లో బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 ఎం ల్/లీటర్ లేదా పొడి గంధకం 1 గ్రామ్/లీటర్ నీటికి పిచికారీ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ వైద్యులు భరోసా కల్పించేలా వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం( ఆకివీడు) చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 3, నంది పత్రిక పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ వైద్యులు భరోసా కల్పించేలా వైద్య సేవలు అందించాలని, అప్పుడే వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా పరిపూర్ణంగా ఉంటారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆకివీడు మండలం పెదకాపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆశా డే మీటింగ్ లో పలు సూచనలు చేశారు. తొలుత ఓపి, యాంటినెంటల్ చెకప్స్, తదితర రిజిస్టర్లను పరిశీలించి కేసులు వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లెప్రసీ, హెచ్ఐవి, టీబీ, డెలివరీ కేసులు ఎన్ని ఉన్నాయని పరిశీలించారు. ఈ నెలలో డెలివరీలు ఎన్ని ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. టిబి వ్యాధిగ్రస్తులకు ముందులను క్రమం తప్పకుండా అందిస్తున్నారా, వారిని చెక్ చేస్తున్నారా, బలమైన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. బాల బాలికల్లో రక్తహీనత కేసులు ఏమైనా ఉన్నాయా, తరచూ ఐసీడీఎస్ సిబ్బందితో కలిసి పరీక్షలు చేస్తున్నారా అని అడిగారు. ఒక్క గర్భిణీ కేసు కూడా మిస్ అవ్వకుండా చూడాలని, టార్గెట్ కపుల్స్ ను కలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. కొంతమంది మీకు తెలియకుండానే చెరువుల దగ్గర పనిచేస్తూ అకస్మాత్తుగా ప్రసవం కావడం జరుగుతుందని, అటువంటి కేసులు కూడా మిస్ అవ్వకుండా అన్ని ప్రాంతాల్లో సమాచారాన్ని తెలుసుకొని వారికి వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పేదల పాలిట వరంలా పనిచేయాలని, అప్పుడే వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా ఉంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయని, అవి వైద్యం రూపంలో ప్రజలకు చేరవ చేసే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే వ్యక్తిగతంగా, సామాజికంగా దేశం ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందితో సమావేశంలో ఉండగానే ఒక వృద్ధుడు కాలు ఇన్ఫెక్షన్ వైద్యం నిమిత్తం అక్కడికి రావడంతో .. అతని ఓపి కార్డు పరిశీలించి, ఎన్ని రోజుల నుంచి వస్తున్నారు, బిళ్ళలు, ఇంజక్షన్ ఇచ్చారా, హాస్పటల్లో బాగా చూస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతని కాలుకు వచ్చిన ఇన్ఫెక్షన్ ను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రమేష్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, గ్రామ సర్పంచ్ బేబీ స్నేతు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, తహసిల్దార్ ఫరూక్, ఇంచార్జ్ ఎంపీడీవో బిఈ మార్కండేశ్వర రావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.





# విద్యార్థులు ప్రయోజకులు కావాలంటే తొలిమెట్టు పదవ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 నంది పత్రిక** ఆకివీడు మండలం పెదకాపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరను, ప్రతిరోజు నిర్వహిస్తున్న మాక్ టెస్ట్ ల మార్కులను పరిశీలించి ప్రతి విద్యార్థిని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాల హాజరై హోటల్ నేర్చుకోవాలని తెలిపారు. ముఖ్యంగా 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే సబ్జెక్టులు చాలా ముఖ్యమైనవని, గ్రూప్ 1, గ్రూప్ 2, యుపిఎస్సి, ఐఏఎస్ తదితర పరీక్షలు అన్నింటికీ ఆ సబ్జెక్టులే పునాది అన్నారు. మీరు పాఠశాలకు వచ్చి బాగా చదువుకుంటే మంచి ప్రయోజకులు అవుతారని, జీవితంలో స్థిరపడి తద్వారా తల్లిదండ్రులను చూసుకోగలుగుతారన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత తరువాత ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర కోర్సులు చదివితే కోర్సు పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకోవాలని, అందరూ పోలీస్ సెట్ ఎగ్జామ్ కూడా వ్రాయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు చేయవచ్చు, ఏ ప్రయోజనాలు ఉంటాయి అనే విషయాలను తెలియజేయాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల నందు ఉన్న లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని, ఏదో ఒక పుస్తకాన్ని ఎంపిక చేసుకుని చదవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా అనేక విషయాలను తెలుసుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంలో విద్యార్థులచే బాగా చదువుతామని, తల్లిదండ్రులను చూసుకుంటామని ప్రతిజ్ఞ చేయించి, వారి దగ్గర నుండి ప్రమాణం తీసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోని స్పోర్ట్స్ ఎక్విప్మెంట్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, ప్రయోగశాల, మియా వాకి ఫారెస్ట్, బాస్కెట్ బాల్ కోర్టు, షటిల్ కోర్టు పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ చేస్తున్న ప్రాసెస్ ను అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి అందించేలా ప్రజలలో అవగాహన కల్పించాలని గ్రామ సర్పంచ్, ఎంపీపీ లకు సూచించారు. అలా వేరు చేసి ఇవ్వకపోతే సమాజానికి చేటు చేసినట్లేనని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అనంతరం గ్రామీణ రక్షిత మంచినీటి పథకాన్ని, ఫిల్టర్ బెడ్లను, చెరువును, వాటర్ పంపింగ్ ను పరిశీలించే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు తగు ఆదేశాలు జారీ



చేశారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిన అందజేయాలని, ఎక్కడ త్రాగునీరు కలుషితం కాకుండా లీకేజీలు ఉంటే అరికట్టాలని ఆదేశించారు. క్లోరినేషన్ పక్కాగా జరగాలని సూచించారు. వాటర్ టాక్స్ కలెక్షన్ ను స్వయంగా పరిశీలించారు. సిబ్బంది చేస్తున్న వాటర్ టాక్స్ కలెక్షన్ ఇన్పుట్స్ ను అడిగి తెలుసుకొని, టాక్స్ చెల్లింపు దారితో మాట్లాడారు. వాటర్ టాక్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వసూలు చేసి ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని గ్రామ కార్యదర్శిని, వీఆర్వోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఇ.నారాయణ, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై.దోసి రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బేబీ స్నేతు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఎంఈఓ రవీంద్రనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఎల్ వి సత్యనారాయణ, తహసిల్దార్ ఫరూక్, ఇన్చార్జి ఎంపీడీవో బిఈ మార్కండేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ వెంకన్న, వీఆర్వో సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.





# రేషన్ షాప్ ఆకస్మిక తనిఖీ

### నిత్యవసర సరకులు వస్తువుల పంపిణీ రిజిస్టర్లు, ఈ పాస్ యంత్రాల పనితీరు పరిశీలన చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**పాలకోడేరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 నంది పత్రిక** ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యవసర వస్తువుల పంపిణీ విధానంపై పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం పాలకోడేరు మండలం గొరగలమూడి గ్రామంలో రేషన్ షాప్ నెంబరు 0537019 ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రేషన్ షాపులో ఉన్న సరుకులను పరిశీలించారు. రేషన్ షాపులో బియ్యం నిత్యవసర సరుకులు వస్తువుల నిలువలు పంపిణీ రిజిస్టర్లు ఈపాస్ యంత్రాలను పరిశీలించారు. కార్డుదారులకు పంపిణీ చేయుచున్న సరుకుల్లో నాణ్యతను పరిశీలించారు. 65 సంవత్సరాల పైబడిన కార్డుదారులకి ఇంటి వద్దకు వెళ్లి నిత్యవసర సరుకులు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందుతున్న సరుకులు అత్యంత ప్రాముఖ్యం కలవని వాటిలో ఎలాంటి అక్రమాలు మోసాలు జరిగిన సహించేది లేదని అన్నారు. ప్రభుత్వం పేదలు అందిస్తున్న నిత్యవసర సరుకులు విషయంలో అక్రమాలు నాణ్యతలేని సరుకులు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా షాపు నిర్వాహకులు పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంలో ఏఎస్ఓ ఎం.రవిశంకర్, డిటి శేషయ్య, వీఆర్వో తదితరులు ఉన్నారు.



## ఈ పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**పాలకోడేరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 నంది పత్రిక** రైతులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా ఈ పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకోడేరు మండలం గొరగనమూడి గ్రామంలో యాప్ ద్వారా డోన్ ఫోటో తీసి ఈ పంట చేయు విధానమును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ పంట నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా పారదర్శకంగా జరిగేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. డోన్ ద్వారా చేయటం వలన ఎక్కువగా ఈ పంట నమోదు చేయడంతో పాటు సమయం ఆదా అవుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల పొలాల్లోకి వెళ్లి అక్కడ సాగులో ఉన్న పంటను పరిశీలించి రైతులతో స్వయంగా మాట్లాడారు. ఈ పంటను యాప్ లో నందు నమోదు పక్రియను జాయింట్ కలెక్టర్ స్వయంగా రైతు తో ఫోటో తీసి పరిశీలించారు. పంట వివరాలు నమోదు, ప్రతి రైతులు యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు . పంట విస్తీర్ణం పంట రకం సాగు పరిస్థితులు సరిగ్గా నమోదు కావాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట నమోదు సరిగ్గా జరిగితేనే రైతులకు ప్రభుత్వ పథకాలు లబ్ధి అందుతుందని, పంట నష్టపరిహారం బీమా మద్దతు ధర వంటి ప్రయోజనాలు సకాలంలో అందుతాయని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అందువల్ల క్షేత్రస్థాయిలో పనిచేసే వ్యవసాయ రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రతి రైతు వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. రైతులు తమ పంట వివరాలు సరిగ్గా నమోదు అవుతున్నాయా లేదా అని పరిశీలించుకోవాలని అన్నారు. ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పంట నమోదు కార్యక్రమం కీలకమైన భాగం అని. రైతులందరూ పంట నమోదు సమయంలో సహకరించి సరైన వివరాలను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు . కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.సంధ్య, గ్రామ కార్యదర్శి, ఆర్ఐ, విఆర్ఓ, రైతులు, ఉన్నారు.



## చిన్నారి ప్రాణాలు కాపాడిన శ్రుతి హాసన్

ప్రముఖ నటి శ్రుతి హాసన్ తన గొప్ప మనసును చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి ప్రాణాలను కాపాడారు. సకాలంలో ఆమె అందించిన సహాయంతో ఓ కుటుంబంలో వెలుగులు నిండాయి. వివరాల్లోకి వెళితే, 'ఆళ్వి' అనే చిన్నారి మీవీణ (మెండెలియన్ ససెప్టబిలిటీ టు మైకోబాక్టీరియల్ డిసీజెస్) అనే అరుదైన జన్యు సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చిన్నారికి అత్యవసరంగా బోన్మ్యారో ట్రాన్స్ప్లాంట్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రుతి హాసన్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. చిన్నారి చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, నిపుణులైన వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూశారు. శ్రుతి చొరవతో ఆళ్వికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగి, పాప పూర్తిగా కోలుకుంది.

# సాగునీటి పంపిణీలో రైతులకు ఇబ్బందులేని విధంగా జల వనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి...

**ఓ అండ్ ఎం లో మంజూరు కానీ పనులను గుర్తించి అత్యవసరపనులకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలి...**
**ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సహాయ సహకారాలు అందించాలి..**
**రబి సాగుకు వంతుల వారి విధానం ద్వారా సాగునీరు సరఫరాపై ప్రజా ప్రతినిధులకు, రైతులకు పూర్తి సమాచారాన్ని అందించాలి.**
**శివారు భూములకు సాగునీరు సరఫరా చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం ఇరిగేషన్ శాఖ పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తణుకు శాసనసభ్యులు ఆరు మిల్లి రాధాకృష్ణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల సాగునీటి సంఘాల అధ్యక్షులు మురళి కృష్ణంరాజు హాజరయ్యారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 31వ తేదీన జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో జిల్లాలో రబి కి సంబంధించి సాగునీటి సరఫరాపై నియోజకవర్గాల వారీగా సమస్యల పరిష్కారంపై సాగు నీటి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రబీ పంటకు సాగునీరు సరఫరాకు అమలు చేస్తున్న ప్రణాళికను తెలియజేయవలసిందిగా ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు జిల్లాలో ఆయకట్టు వివరాలు, వంతులు వారీగా సాగునీటి సరఫరా, నీటి లభ్యత, కాలువల మూసివేత అనంతరం చేపట్టే పనులపై శాసనసభ్యులు సమక్షంలో వివరించారు. రైతుల వద్ద నుండి వాటర్ టాక్స్ కట్టించడానికి నీటి సంఘం సభ్యులు అవగాహన కల్పించాలని, సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళికతో సాగునీటి విడుదల చేపట్టాలన్నారు. ఓ అండ్ ఎం లో కవర్ కానీ పనులకు ప్రతిపాదన తయారుచేసి సమర్పించాలన్నారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి కాలువ మురుగు కాలువలను తలపిస్తున్నాయని, దుర్భరమైన పరిస్థితులలో రైతులు సాగు చేస్తున్న అన్నారు. మురుగునీరు కాలువలనులోకి వెళ్లకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలలోని పూడికడికలను తొలగించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. పురపాలక సంఘాల పరిధిలోని మురుగునీరు కాలువలలోకి కలవకుండా ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మురుగునీరు కాలువలను పూర్తి ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. నియోజకవర్గంలో రైతులు డ్రైన్లను ఆక్రమించడం ద్వారా సాగునీటికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, స్వచ్ఛందంగా వాళ్ళు తిరిగి అప్పగించాలన్నారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యలకు రూ.1.79 కోట్లు ఖర్చు చేస్తే సుమారు 12 వేల వరకు ఎకరాల వరకు ముంపు తగ్గుతుందన్నారు. పందికోడు దగ్గర అడ్డుకట్ట వేసి రైతుల వ్యవసాయం చేస్తున్నారని దీనికి కారణంగా శివారు భూములకు నీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కాలువలోనికి చెత్త వేయకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఏసీ చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కాలువలు, డ్రైన్స్ సంబంధించి చేపట్టవలసిన పనులకు ఫిబ్రవరి నెలాఖరు నాటికి టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి, పాలు కట్టేసే నాటికి చేయవలసిన పనులకు సిద్ధంగా ఉండాలన్నారు. కాలువలు మూసివేత తర్వాత టెండర్ల ప్రక్రియ మొదలుపెడితే పనులు చేపట్టడానికి సమయం సరిపోదని, దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రబి సాగుకు సాగునీరు సరఫరాలో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తణుకు



శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో రబి పంటకు ఎటువంటి సాగునీటి సమస్య లేకుండా అధికారులు సమయముతో పనిచేయాలన్నారు. ఇరిగేషన్, డ్రైన్స్ ఇంజనీరింగ్ అధికారులు గతంలో చేపట్టిన పనులు, వివిధ పనులకు ఉన్నతాధికారులకు పంపిన ప్రతిపాదనలు, అంచనా వ్యయం, తదితర సమాచారాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకునే విధంగా ఉండాలన్నారు. వంతులు వారి విధానం ద్వారా సాగునీరు సరఫరా తేదీల సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు, రైతులకు ముందుగా తెలియజేయాలన్నారు. ప్రణాళిక లేకుండా కాలవలు వదలడంతో చేపల చెరువులు, రొయ్యల చెరువులు నింపుకొని, మిగతా నీరు పంట పొలాలు ముంపుకు గురిచేస్తుంది అన్నారు. అధికారులు సాగునీటి విడుదలపై గత చరిత్రను తెలుసుకుని పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో రబి సాగు ఆయకట్టు విస్తీర్ణం, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు, రబి పంటకు సాగునీరు లభ్యత, తదితర వివరాల గణాంకాలు కావాలని కోరగా సంబంధిత ఎస్ ఇ సమావేశంలో లేకపోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. ఇక మీదట సమీక్ష సమావేశాలకు తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలన్నారు. తాను కోరిన సమాచారాన్ని సమగ్రంగా కచ్చితత్వంతో అందజేయాలన్నారు. జిల్లాకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టిన సంబంధిత సమాచారాన్ని గణాంకాలను తప్పనిసరిగా ప్రజా ప్రతినిధులు అందజేయాలన్నారు. జిల్లాల విభజన జరిగి సుమారు మూడు సంవత్సరాలు అవుతున్న కొత్త జిల్లాకు పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం ఇబ్బందికరమైన పరిస్థితి అని వ్యాఖ్యానించారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దర్భరేవును ప్రక్షాళన చేయాలని, అలాగే రుస్తుంబాధ డీసిల్టింగ్ చేయాలని కోరారు. నక్కల డ్రైన్ పూడిక వలన 4 మండలాల్లోనీ శివారు ప్రాంతాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న అన్నారు. కాలువలు కట్టేయడానికి ఖచ్చితమైన తేదీని పాటించడం లేదని, గడువు తేదీ నుండి వారం వారం పెంచుకుంటూ పోవడంతో ఓ అండ్ ఎం పనులు చేయడానికి సమయం సరిపోవడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల సాగునీటి సంఘాల అధ్యక్షులు మురళి కృష్ణంరాజు, ఇరిగేషన్ ఈఈ యు.సురేష్, డ్రైన్స్ ఈఈ సత్యనారాయణ, ఇరిగేషన్, డ్రైన్స్ ఇంజనీరింగ్ అధికారులు, నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులు, నీటి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అరచేతిలో పంచభూతాలు..

సేకరణ: పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

మీరు ఎప్పుడైనా పండితులు, పురోహితులు ఆరాధన చేస్తుండగా చూసారా. వివిధ ఆలయాల్లో అర్చకులు దేముడికి హారతి ఇచ్చేటప్పుడు, నైవేద్యం పెట్టేటప్పుడు గమనించారా. ఆ సమయంలో వాళ్ళు అరచేతిని తిప్పుతూ వేళ్ళతో కొన్ని ముద్రలు పెడుతూ ఉంటారు. అలాగే భరతనాట్యం, కూచిపూడి మొదలైన నాట్యాలలో కూడా చేతి ముద్రలకి ఎంతో విశిష్ఠ స్థానం ఉంది. యోగా చేసేటప్పుడు, ధ్యానంలో ఉన్నప్పుడు కూడా ఎంతో మంది చేతులతో వివిధ రకాలైన ముద్రలు వెయ్యటం మనం చూస్తూ ఉంటాం. మన పురాతన వైదిక సాంప్రదాయాన్ని ఒకసారి గమనించినట్లయితే మనకు ఎంతో సులువుగా అర్థమయ్యేది ఏంటో తెలుసా? మన చేతి వేళ్ళల్లోనే పంచభూతాలు నిక్షిప్తమై ఉన్నాయి అని. మనకే తెలియని శక్తి మన చేతి వేళ్ళలో దాగి ఉంది. బొటను వేలిలో అగ్ని, చూపుడు వేలిలో గాలి, మధ్య వేలిలో ఆకాశం, ఉంగరం వేలిలో భూమి, చిటికిన వేలిలో నీరు ఉంటాయట. మన చేతిలో ఉన్న శక్తి మనకి తెలియట్లేదు. చేతి వేళ్ళలో ఉన్న శక్తి నరాల ద్వారా మెదడు వరకు వ్యాపిస్తుంది. అలాగే మేడ నుంచి నరాల ద్వారా వేళ్ళల్లోకి ప్రసరిస్తుంది. అందుకే ఆశీర్వచనానికి కూడా మనం పెద్ద పీట వేశాం. పెద్దవాళ్ళు పిల్లల్ని ఆశీర్వదించటం ద్వారా వారి చేతిలో ఉన్న శక్తి కలిపిన అక్షింతలకు అంటి మన తల మీద పడేసరికి మనకి ఏదో తెలియని బలం వచ్చినట్టు అనిపిస్తుంది.ఆదిత్యయోగీ. అలా పంచభూతాలు మన అరచేతిలోనే ఉండటం వల్ల మనం వేసే ఒక్కొక్క ముద్రకి ఒక్కొక్క శక్తి ఆవహించి ఉండి దాని పని అది చేసుకుని



పోతుంది. చేతితో అన్నం తినటం కూడా మన పెద్దవాళ్ళు మంచిదని ఊరికే చెప్పలేదు. అన్నాన్ని ముందుగా నీటితో శుద్ధి చేసుకుని చేత్తో తినటం వల్ల చేతిలో ఉన్న శక్తి తరంగాలు అన్నం జీర్ణం అయ్యేలా చేస్తాయి. మనం తినే అన్నంలో ఏవైనా దోషాలు ఉన్నా అవి తగ్గుతాయి కూడా. మన శక్తి మనకి తెలియక పాశ్చాత్య ధోరణులకి ఆకర్షించబడి మనం స్పూన్స్ తో తినటం అలవాటు చేసుకుంటున్నాం. అందుకే తినే పదార్థాలు శుద్ధి కాక మనకి ఇన్ని అనారోగ్యాలు. అంతేకాదు మన చేతి వేళ్ళల్లో ఇలా శక్తి తరంగాలు, పంచభూతాలు నిక్షిప్తమై ఉండటం వల్ల మనం చేతితో ఎక్కువసేపు పట్టుకునే వస్తువుల ప్రభావం కూడా మనపై ఎంతో ఉంటుంది. జపం చేసేవాళ్ళు మానసిక ప్రశాంతత కోరుకుంటారు కాబట్టి వాళ్ళు తులసి పూసలు చేత్తో తిప్పుతూ జపం చేస్తారు. అలాగే మనం నిశితంగా పరిశీలిస్తే చేత్తో ఎక్కువసేపు పెన్ను పట్టుకుంటే కాసేపయ్యేసరికి పేపర్ కనిపిస్తే ఏదో ఒకటి రాయాలని లేదా ముగ్గులు వెయ్యాలని అనిపిస్తూ ఉంటుంది. అలాగే కర్ర కాసేపు పట్టుకుని ఉంటే దానితో దేనినైనా కొట్టాలని అనిపిస్తుంది. అలాగే కత్తి చేత్తో పుచ్చుకుంటే కాసేపయ్యేసరికి దేని మీదైనా విసిరి అది విరిగేలా చెయ్యాలనిపిస్తుంది లేదా దేనినైనా పొడవాలనిపించి ఆఖరికి కూరగాయలని అటు ఇటు గాట్లు పెడతాం. ఇలా మనం చేత్తో ఏ వస్తువు పట్టుకుంటే ఆ వస్తువు సహజ గుణాన్ని మన చేతులు గ్రహించి వాటితో చేసే పనులు మనం స్వయంగా చేసేలా చేస్తాయి. ఆఖరికి మన జీవితం ఎలా ఉంటుందో కూడా మన అరచేతిలోనే ఉంటుంది. అందుకే హస్తసాముద్రికంలో మన చేతిలోని రేఖలని చూసి మన జాతకం చెపుతారు. ఇంకా మనకి తెలియని ఎన్నో విద్యలలో కూడా చేతి వేళ్ళను ఉపయోగించి చికిత్స చేసే విధానం కూడా ఉంది. అంత శక్తి ఉన్న చేతులు మనకి ఉన్నాయని గుర్తించకపోవటం మన తప్పే. ఇలా పంచాభూతలనే మన చేతిలో పెట్టిన దేముడికి ఎన్నిసార్లయినా చేతులెత్తి మొక్కచ్చు..

## ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను తహసిల్దార్‌కు అందజేసిన టిడిపి నేతలు



పోరుమామిళ్ల ఫిబ్రవరి 3 (నంది పత్రిక): పోరుమామిళ్ల మండలంలో ఇటీవల బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను మంగళవారం తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రితేష్ రెడ్డి పీఏ బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, రంగసముద్రం పంచాయతీ ఎంపిటిసి కలవకూరి రమణ నాయుడు పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారిక లేఖతో పాటు తహసిల్దార్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వాహనాలు తనిఖీ చేసిన బేతంచెర్ల ఎస్ ఐ.



బేతంచెర్ల ఫిబ్రవరి 3 ( నంది పత్రిక ). బేతంచర్ల పట్టణం నందు ఎస్సై రమేష్ బాబు పోలీసు సిబ్బందితో కలిసి మంగళ వారం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించారు. అనంతరం వివిధ వాహనాలకు లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన వివిధ పత్రాలను పరిశీ లించడమైనది. ఈ సందర్భంగా ఎస్ ఐ వాహనదారులకు,రోడ్డు భద్రత నియ మాలను పాటించాలని, హెల్మెట్ ధరిం చాలని, మద్యం సేవించి వాహనాలను నడుప రాదని,ఓవర్ స్పీడగా వాహనాలను నడుప రాదని పలు సూచనలు చేశారు.

## రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన ఘనత టిడిపి దే... గౌరు, గిత్త.





జూపాడు బంగ్లా,ఫిబ్రవరి :3 :(నంది పత్రిక ): రాయలసీమ రైతుల సంక్షేమాన్ని కోరి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిర్మించిన ఘనత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావుకి దక్కుతుందని నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. అదే బాటలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కష్టపడుతూ సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నారని ఆమె తెలిపారు. మంగళవారం టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలి గా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడు బంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ను సందర్శించి రాయలసీమ ఎత్తిపోతలను పరిశీలించేందుకు వచ్చిన ఆమెకు నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,మండల కన్వీనర్లు, పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత నందికొట్కూర్ శాసనసభ్యులు గిత్త జయ సూర్య లు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు రాయలసీమ లోని రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం కోసం ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత టిడిపిదే అన్నారు. అదే బాటలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతూ రాయలసీమ రైతుల శ్రేయస్సు కోసం సాగునీటి ప్రాజెక్టులు చేపడుతున్నారని వారు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కేంద్ర జల వనరుల శాఖ,పర్యావరణ, కృష్ణ బోర్డు, అడవులు, అపెక్స్ కమిటీ లాంటి అనుమతులు లేకపోవడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను కేంద్ర జలవనరుల శాఖ 7 /7 2021 న రాష్ట్ర ప్రభుత్వానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేయాలని నోటీసులు ఇచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేసరికి నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు అప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి మిగిలిన 10 శాతం పనులు మిగిలి ఉంటే కేంద్ర ప్రభుత్వానికి సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయని నివేదిక సమర్పించారన్నారు. దాని ఫలితంగా పాణ్యం నియోజకవర్గంలోని గోరుకల్లు రిజర్వాయర్ పనులు నిలిచిపోయి రైతులకు సాగునీరు అందించేందుకు ఇబ్బంది పడ్డామన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గోరుకల్లు రిజర్వాయర్ దుస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వివరించడం తో స్పందించి రూ 58 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే నందికొట్కూరు నియోజకవర్గంలోని అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిపోతే ఆ పనులను చేసేందుకు అప్పట్లో మూడు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయ్యేదని ఆ పనులను చేపట్టకపోవడంతో ప్రస్తుతం రూ 36 కోట్ల వ్యయానికి చేరుకుందన్నారు.బడ్జెట్ సమావేశాలు అనంతరం కట్ట నిర్మాణ పనులు చేపడతామన్నారు. కేసీ కెనాల్ క్రింద రెండవ పంటకు దశలవాదిగా నీళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూర్,పగిడ్యాల,జూపాడు బంగ్లా,మండల కన్వీనర్లు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,పలుచాని మహేశ్వర్ రెడ్డి,గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సి. గిరీశ్వర్ రెడ్డి ,సాగునీటి సంఘం చైర్మన్ లు మద్దూరు తిమ్మారెడ్డి, కౌన్సిలర్ జాకీర్ నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, తర్తురు దేవస్థానం చైర్మన్ మందడి నారాయణరెడ్డి, తుడిచెర్ల రాముడు, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, కనకయ్య కొట్టాల సుధాకర్, మందడి దొరబాబు రెడ్డి, జంగాల పెద్దన్న, తర్తూరు రమణారెడ్డి, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, తాటిపాడు కృష్ణారెడ్డి, లక్ష్మణ గౌడ్, దేవా సహాయం, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అహోబిలం బ్రహ్మోత్సవాలపై సమీక్ష వేలాది సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించేలా కార్యచరణ సిద్ధం చేసుకోవాలి.

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### అహోబిలం మఠం సహకారం తప్పనిసరిగా ఉండాలి

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### సీఎం డిప్యూటీ సీఎం నారా లోకేష్ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ




ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 3 నంది పత్రిక అహోబిలం బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విజ్ఞప్తి చేశారు. ఈనెల 20 నుండి మార్చి 4వ తేదీ వరకు అహోబిలం లో జరగనున్న శ్రీ ఎగువ దిగువ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి మంగళవారం దిగువహోబిలంలో టీటీడీ కల్యాణ మండపంలో లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేలాది సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని రకాల వసతులను కల్పించేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. తాగునీరు , పారిశుద్ధం, డ్రైనేజీ ,రవాణా, విద్యుత్తు, పార్కింగ్, మరుగుదొడ్లు వంటి సౌకర్యాల కల్పనపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. అహోబిలం మఠం సహకారం తప్పనిసరిగా ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు . భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు రెండవ సమీక్ష సమావేశానికి వసతుల కల్పనపై ప్రణాళిక సిద్ధం చేసుకుని హాజరుకావాలని తెలిపారు. కళ్యాణోత్సవ సమయంలో ఉభయదారులు అధికంగా హాజరవుతున్నారని నియంత్రించేలా చూడాలని డిఎస్పి ప్రమోద్ సూచించారు. అహోబిలంలో లాడ్జి లు అధికంగా వసూలు చేయకుండా నిర్నిత సొమ్మునే రుసుములు వసూలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ బివి రమణ, మఠం సీఈఓ వీఎల్ఎన్ రామానుజన్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ తాసిల్దార్ జ్యోతి రత్న కుమారి, ఎంపీడీవో నూర్జహాన్ బేగం, ఎస్ఐ వరప్రసాద్, ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ,అటవీ రెవెన్యూ విద్యుత్తు పంచాయతీరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి.

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్.




కేసముద్రం, ఫిబ్రవరి 03(నంది పత్రిక):కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్ల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ఉపాధి హామీ కూలీలు అందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఐటియు కేసముద్రం మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ సభ్యులు పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ నంబి కిషోర్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు, రైతులకు, ప్రజలకు అండగా లేకుండా బడా పెట్టుబడి కార్పోరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి దేశ సంపదను, కార్మికుల శ్రమను బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోచిపెడుతూ పెట్టుబడిదారి వర్గానికి, కార్పొరేట్ల అడుగులకు మడుగులొత్తుతూ దేశంలోని కార్మికులకు, రైతులకు ప్రజలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఆశ వర్కర్లు స్వచ్ఛంద సేవకులుగా కాకుండా రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని, 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలనీ, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన విబిజిరాంజి చట్టాన్ని రద్దు చేయాలని, ఎల్ఐసిలో విదేశీ పెట్టుబడులను అనుమతించ రాదని, రైతుల మోటార్లకు మీటర్లు విధించే నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, మల్లీశ్వరి, కోమల, సువార్త, దేవేంద్ర, ఉపేంద్ర, జ్యోతి, అనిత, స్వరూప, శారద, సుజాత, జ్యోతి, స్వర్ణలత, స్వరూప, విజయ, నాగమణి, సుజాత, సుగుణమ్మ, వనమాల, సుజాత, నీల, అమృత పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం "ఢిల్లీ చలో" కు కంకణ బద్ధులై తరలిరండి.

### టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు.

కేసముద్రం, ఫిబ్రవరి 03(నంది పత్రిక):దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, విధానపరమైన దాడులు, జీవన భద్రతపై ముప్పును నిరసిస్తూ ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఫిబ్రవరి 5న ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ "ఢిల్లీ ఛలో" ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో ఛలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులను టెట్ భారంతో వేధించడం, ఎన్పిఎస్/యుపిఎస్ పేరుతో పెన్షన్ భద్రతను లాక్కోవడం, ఎన్ఇపి2020 ద్వారా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడం, పాఠశాలల విలీనాలు, మూసివేతలు, ఉపాధ్యాయులను బోధనేతర పనులతో ఇబ్బంది పెట్టడం, కాంట్రాక్ట్ ఉద్యోగులపై వివక్ష, 8వ వేతన సంఘం అమలులో తీవ్ర జాప్యం మొదలగు సమస్యలు అన్ని కలిసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కూల్చివేసే ప్రమాదకర పరిస్థితికి తీసుకెళు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో




**టెట్ నుండి మినహాయింపు, ఎన్పిఎస్/యుపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ,** ఎన్ఇపి2020 ఉప సంహరణ, ప్రాథమిక ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు, పాఠశాలల విలీనాలు, మూసివేతలకు తక్షణమే బ్రేక్ వేసి, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు విముక్తి, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కనీస వేతనాల అమలు, 8వ వేతన సంఘాన్ని వెంటనే అమలు చేయాలనే డిమాండ్లపై ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సహనం ఇక చరమాంకానికి చేరుకుందని, ఇది వ్యక్తిగత సమస్య కాదనీ, ప్రభుత్వ విద్యను, భవిష్యత్ తరాలను కాపాడుకునే పోరాటమని ఉద్ఘాటించారు. ఈ హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 5 ఢిల్లీ ఛలోకు కంకణ బద్ధులై తరలి రావాలని ఉపాధ్యాయులను కోరారు. ఒక్క ఉపాధ్యాయుడుఒక్క అడుగు ముందుకేస్తే ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేననీ, "ఐక్యతే మన బలంపోరాటమే మన మార్గం" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీసం నర్సయ్య, కోడం శ్రీనివాస్, అప్పాల నాగరాజు, తమ్మే శ్రీనివాస్, రణధీర్, శ్రీధర్, ఇనుగుర్తి మండల కార్యదర్శులు గంగుల వేణు, సారంగపాణి, వెల్దండి సతీష్, నర్సింహాచారి, రాహుల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు చేయాలి

- తహసీల్దార్ ఉమారాణి



కొత్తపల్లి - నంది పత్రిక : పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు వందరోజుల యాక్షన్ ప్లాన్ను పక్కాగా అమలు చేయాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు.మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవ తరగతి చదివే ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాందోళనలను తొలగించి శ్రద్ధగా చదువుకొనే చేయాలన్నారు. వందశాతం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలే కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో పన్నులు వసూళ్ళలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు

### పంచాయతీరాజ్, డ్వామా, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తిచేయాలి
### వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలి
### అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్

ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 3 నంది పత్రిక: గ్రామ పంచాయతీలలో పన్నుల వసూళ్లు లక్ష్యాలను సాధించిన అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుండి పిఎం అజయ్, యూనిఫైడ్ ఫామిలీ సర్వే, పన్నులు వసూళ్లు, ఉపాధి హామీ, పీ4, కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్, వాట్సాప్ గవర్నెన్స్, అంగన్వాడీ లలో టాయిలెట్లు, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, స్వమిత్వా , తదితర కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఆస్థి, నీటి పన్నుల వసూళ్లు కేవలం 18 శాతం మాత్రమే ఉండడంతో ఎంపిడిఓ లపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కార్యదర్శుల వారీగా పన్నుల వసూళ్ల లక్ష్యాలపై నివేదిక సమర్పించాలని డిపిఓ ని కలెక్టర్ ఆదేశించారు. రానున్న వారం రోజులలో పన్నుల వసూళ్ళలో ప్రగతి లేకపోతే తక్కువ శాతం వసూలు చేసిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటానన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్, డ్వామా, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల ద్వారా చేపట్టే వివిధ నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ్ యోజన కింద చేపట్టిన రోడ్లు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. పనులు పూర్తిచేసిన వెంటనే బిల్లులను ఆన్లైన్ లో సమర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్లు వెంటనే పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిదినాల కల్పన నూరు శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించి 'మన మిత్ర' యాప్ ను ప్రజలు డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నిర్దేశించిన మేర అక్షరాస్యత సాధించాలన్నారు. పీ4 కార్యక్రమం లో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పంచాయత్ రాజ్ , ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ లు జెడ్. రమేష్ , త్రినాధ్ బాబు, డ్వామా పీడీ సుబ్బారావు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డియాండ్ చేస్తూ ఈనెల 5వ తేది ఛలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ... వైసీపీ నేతలు




నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 3 ( నంది పత్రిక ) రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డియాండ్ చేస్తూ ఈనెల 5వ తేది ఛలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నంద్యాల వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ రాష్ట్ర కార్యాదర్శి దేశం సుధాకర్రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా కార్యదర్శి దేవనగర్ బాష, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, క్రిస్టియన్ మైనార్టీ వైసీపీ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్ వైయస్సార్ నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల అసెంబ్లీ వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు మనోజ్ కుమార్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మరియు మున్సిపల్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్స్ వైసీపీ నాయకులు పిలుపు నిచ్చారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడి ఆదేశాల మేరకు స్థానిక వైసీపీ కార్యాలయంలో ఛలో పోతిరెడ్డిపాడు సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. రాయల సీమకు చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని తిప్పికొడదామని వైసీపీ నేతలు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ...రాయలసీమ వాసి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేశారని విమర్శించారు. ఆంధ్రా సీఎం చంద్రబాబు తెలంగాణా సీఎంతో చీకటి ఒప్పందం చేసుకొని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయకుండా ఆపారని ఆరోపించారు. ఇది రైతాంగానికి రాయలసీమ ప్రాంత ప్రజలకు, రాష్ట్రానికి తీరని అన్యాయం అన్నారు. రాయలసీమ ప్రాంతానికి రావలసిన సాగునీట వాటాకోసం, హక్కుల కోసం వైసీపీ పోరాటం తరుపున నిరంతరంగా పోరాటాలు చేస్తామని తెలిపారు. అధికార ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు వైసీపీ ఆద్వర్యంలో చేపడుతున్న ఛలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగకు రాయలసీమ ప్రాంత రైతాంగం, ప్రజలు పోతిరెడ్డిపాడు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.



# క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం...!



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందేశం
### ప్రపంచ క్యాన్సర్ నిర్మూలన దినోత్సవం (ఫిబ్రవరి 4న) సందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు

కడప, చీప్ బ్యూరో ఫిబ్రవరి 3 : నంది పత్రిక ఏ ఒక్కరూ కూడా క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తు జాగ్రతలతో.. క్యాన్సర్ రహిత సమాజాన్ని మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఆయన ప్రత్యేక వీడియో సందేశాన్నిచ్చారు. సమాజంలో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా దూరం చేసే దిశగా ప్రత్యేక ప్రణాళిక ద్వారా.. ప్రతి కుటుంబాన్ని క్యాన్సర్ రహిత ఆరోగ్య కుటుంబంగా మార్చేదిశగా ముందడుగు వేస్తోందన్నారు. అందులో భాగంగానే బుధవారం జిల్లాలోని అన్ని గ్రామ, పట్టణ స్థాయిలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి కుటుంబానికి వైద్య సిబ్బంది ద్వారా ప్రత్యేక ఆహ్వానాన్ని కూడా అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపన కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపడుతున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీ, పురుషులు ఆరోగ్య కేంద్రాల నుండి ఇంటివద్దకు వచ్చే వైద్య సిబ్బంది వద్ద వారి వివరాలను నమోదు చేసుకుని ఈ స్క్రీనింగ్ టెస్టులను చేయించుకోవాలన్నారు. టెస్టులు చేయించుకున్న వారి వివరాలు గోపంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇటీవలి కాలంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వ్యాధులు ఎంతోమందిని క్రుంగదీయడమే కాకుండా ప్రాణాపాయ స్థితిలో పడటం కూడా గమనిస్తున్నామని గుర్తు చేశారు. ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టుల నిర్వహణకు వచ్చే మీ పరిధిలోని వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించి మీ కుటుంబాలతో పాటు సమాజం మొత్తాన్ని క్యాన్సర్ రహితంగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ వీడియో సందేశం ద్వారా ప్రజలను కోరారు.

# గ్రూప్2లో ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించిన సానియాకు ఘన సన్మానం



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 3, నంది పత్రిక ప్రతిభ అనేది ఒకరి సొత్తు కాదని కష్టపడి చదివితే విజయం వరిస్తుందని ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, అపుస్మ అధ్యక్షులు టీ అమీర్ బాషా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గంగన్న లు తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ శారదా శిల్పకళా మందిరం ఆవరణలో గ్రూప్ 2 పరీక్షలో సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన సానియా ను ప్రముఖ శిల్పి, కాళికామాత ఆలయ చైర్మెన్ దురుగడ్డ రవీంద్రాచారి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి శిల్పకళా మందిరం యజమాని ఎస్ కే భాష కుమార్తె సానియా గ్రూప్2 లో విజయం సాధించడంతో తమకుమార్తె సాధించినంత ఉత్సాహంతో ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి ఆమెకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించడం ఆదర్శనీయం అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రతిఒక్క మహిళా మంచి విద్యను అభ్యసించి ఉద్యోగం సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళికామాత ఆలయ చైర్మన్ దురుగడ్డ రవీంద్ర చారి, ఆలయ మహిళా కమిటీ నాయకురాలు, శిల్ప కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

కర్నూలు నంది పత్రిక..... విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు** అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు** రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

**రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు**

మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.



# ఇంట్లో ఆడపిల్ల ఉందా..?

### -వంటావార్పు కాదు. కచ్ఛితంగా నేర్పించాల్సిన 5 విషయాలు ఇవి!



మంత్రాలయం ఫిబ్రవరి03 (నందిదినపత్రిక ప్రతినిధి) ఇంట్లో ఆడపిల్ల ఉంటే.. పేరెంట్స్ కచ్చితంగా కొన్ని విషయాలు నేర్పించాలని నిపుణులు చెబుతున్నారు. ఏది నేర్పినా, నేర్పించక పోయినా, ఇవి నేర్పిస్తే.. వారి జీవితం సవ్యంగా సాగుతుంది. ఆడపిల్ల అనగానే ఇంటి పనీ, వంట పనీ నేర్చుకొని ఉండాలని పెద్దలు చెబుతూ ఉంటారు. ఇవి నేర్పించకపోతే... పెళ్లయ్యాక అత్తారింట్లో ఇబ్బందులు పడతారని చెబుతూ ఉంటారు. కానీ.. వంటా- వార్పు నేర్పించినా.. నేర్పించకపోయినాకచ్చితంగా ఐదువిషయాలు నేర్పించాలని నిపుణులు చెబుతున్నారు. ఆ ఐదు విషయాలు ఏంటో చూద్దాం. ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసంతో ఉండటం నేర్పించాలి. చాలా ఇళ్లల్లో ఆడపిల్లల అభిప్రాయానికి ఎక్కువ విలువ ఇవ్వరు. కానీ మీరు అలాంటి పొరపాటు చేయకూడదు. తన అభిప్రాయానికి కూడా విలువ ఉంటుందని ఆమెకు అర్థం అయ్యేలా పెంచండి. ఎవరైనా తనకు నచ్చని పని చేయమని అడిగితే, కచ్చితంగా లేదని చెప్పడం నేర్పించాలి. నువ్వు ఇతరులను మెప్పించడానికి పుట్టలేదు, నీసొంత గుర్తింపు కోసం బతకాలి అనే మాట మీరు రోజూ మీఅమ్మాయికి చెప్పాలి. 2.మంచి, చెడు చిన్నవయసు నుండే తన శరీరానికి సంబంధించిన హక్కు తనకు మాత్రమే ఉంటుందనే విషయం మీ పిల్లలకు నేర్పించాలి. ముఖ్యంగా గుడ్ టచ్ కీ, బ్యాడ్ టచ్ కీ ఉన్న తేదీని నేర్పించాలి. ఎవరైనా తాకినప్పుడు అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే తల్లి దండ్రులకు చెప్పాలి అనే విషయాన్ని నేర్పాలి. తన శరీరం గురించి ఆమెకు అవగాహన ఉంటే, ఎవరైనా తప్పుగా ప్రవర్తించినప్పుడు తొందరగాగుర్తించగలుగు తుంది. 3.ఆర్థిక స్వతంత్రత. పెళ్లి చేసుకుంటే నీబాధ్యత భర్త చూసుకుంటాడు అని కాకుండా, నీకంటూ ఒకఆర్థిక పునాది ఉండాలి అనే విషయం పిల్లలకునేర్పించాలి. అంతేకాదు, చిన్నప్పటి నుండే డబ్బును ఎలాపొదుపు చేయాలి, ఎలా ఖర్చు చేయాలి అనే అవగాహన కల్పించాలి. ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం వల్ల ఆమె ఏ పరిస్థితిలోనూ ఇతరులపై ఆధారపడకుండా ధైర్యంగా నిర్ణయాలు తీసుకో గలదు. జీవితంలో ఎప్పుడూ గెలుపే ఉండదు. ఓటమి ఎదురైనప్పుడు కుంగి పోకుండా, మళ్ళీ ఎలా నిలబడాలో నేర్పండి. నువ్వు ఓడిపోయినా మేము నీవెంటే ఉంటాం అనే నమ్మకాన్ని ఇవ్వండి.తన తప్పుల నుండి నేర్చుకోవడం, మానసికంగా దృఢంగా ఉండటం ఆమెకు గొప్ప ఆయుధం అవుతుంది.

**5.ఆత్మగౌరవం, వ్యక్తిత్వం**అందం కంటే గుణం, రంగు కంటే వ్యక్తిత్వం ముఖ్యమని నేర్పండి.ఇతరులు ఏమను కుంటారోనని తనవ్యక్తిత్వాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదని చెప్పండి. ఒకరిని గౌరవించడంఎంతముఖ్యమో, తనను తాను గౌరవించు కోవడం కూడా అంతే ముఖ్యమని అర్థం కావాలి. తండ్రి, తల్లిగా మీరు చేయాల్సిన పని:మీకూతురు మీతో ఏదైనా చెప్పడానికి వచ్చినప్పుడు, ఆమె చెప్పేది జడ్జ్ చేయకుండా. చెప్పేది వినాలి. అప్పుడే ఆమెకు మీపై నమ్మకం పెరుగుతుంది.

## నది పొడవునా ఎటువంటి వంతెనలులేనినది అమెజాన్ నది.



మంత్రాలయం ఫిబ్రవరి03 (నందిదినపత్రిక ప్రతినిధి) అమెజాన్ మూడు దేశాల గుండా ప్రవహిస్తుంది మరియు 30 మిలియన్లకు పైగా ప్రజలు నది పరీవాహక ప్రాంతంలో నివసిస్తూ ఉన్నప్పటికీ, నదిపై వంతెనలు లేవు. అమెజాన్‌లో విస్తారమైన జంగిల్ బేసిన్ ఉంది, ఇందులో చిత్తడి నేలలు, విస్తృతమైన చిత్తడి నేలలు మరియు లోతైన, దట్టమైన పొదలు ఉన్నాయి, వంతెనలను నిర్మించడం కష్టతరం చేస్తుంది. వర్షా కాలంలో, నది ముప్పై అడుగులు పెరుగుతుంది మరియు ఒకప్పుడు మూడు మైళ్ల వెడల్పు ఉన్న క్రాసింగ్‌లు వారాల వ్యవధిలో ముప్పై మైళ్ల వరకు విస్తరిస్తాయి. నది తరచుగా చెత్తతో నిండి ఉంటుంది, వీటిలో తేలియాడే వృక్ష ద్వీపాలు మతుపాస్ అని పిలుస్తారు, ఇవి 10 చదరపు ఎకరాల వరకు ఉంటాయి. తక్కువ జనాభా ఉన్నందున మరియు వంతెన అవసరం లేకుండా ప్రజలను ఒక వైపు నుండి మరొక వైపుకు పడవలో ఉంచడానికి బాగా స్థిర పడిన రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

## ఆంబోతు రాంబాబుకు ఈ గతి పట్టాల్సిందే

### ఎంపీటీసీ రంగమ్మ తనయుడు నాగోజన్న



మడకశిర నంది పత్రిక న్యూస్ ఫిబ్రవరి 03: మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి కటకటాల వెనుక వెళ్లడం ఆయనకు ఈ గతి పట్టాల్సిందేన అంటూ అగలి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం యువ నాయకుడు రంగమ్మ తనయుడు నాగోజన్న పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబు వాడిన భాష సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజాసేవకు పాటుపడాలని అలాకాకుండా, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని వ్యక్తిగతంగా దూషించడం, అంతేకాకుండా వారి తల్లిని అవమానించడం అత్యంత ఖండనీయమైన చర్య రాజకీయాలలో వాదనలు, విమర్శలు ప్రతి విమర్శలు సర్వసాధారణం కానీ అవి వ్యక్తిగత దూషణల స్థాయికి దిగజారకూడదని ఆయన సూచించారు. ప్రజలు నాయకుల నుంచి విలువలతో కూడిన రాజకీయాలను ఆశిస్తున్నామన్నారు.

రాజకీయ మనువాడలో ఎన్నో అవార్డులు చివాట్లు కష్టసుఖాలు ఎదుర్కొని కేవలం పార్టీ పార్టీ అజెండా, పార్టీ సిద్ధాంతాలు నమ్ముకొని కేవలం పార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం కోసం కష్టపడి మాలాంటి నాయకులు ఉన్నంతకాలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద ఈగ కూడా వాల నీయమని పునరుద్ఘాటించారు. వైకాపా నాయకుల ఉనికి కోసం తమ మాటల్లో సంయమనం పాటించి, గౌరవప్రదమైన రాజకీయ సంస్కృతిని కాపాడాలని హెచ్చరించారు. అలానే మన మడకశిర నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతలు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో స్థానిక వైకాపా నాయకులు కూడా ఏదో లడ్డు వివాదం సాగు చేసుకుని చివాట్లు పెట్టడం సరికాదని త్వరలోనే వారికి కూడా ప్రజలు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతారని ఎంపీటీసీ రంగమ్మ తనయుడు నాగోజన్న హెచ్చరించారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులకు బి ఫారాలు అందించిన ఎన్నికల సమన్వయకర్త సతీష్ రెడ్డి



మంగళవారం రోజున టిఆర్ఎస్ మండల కార్యాలయంలో కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ బి-ఫాం లను ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, సీనియర్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి రంగారావు, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్, జాటోత్ హరీష్ నాయక్, గుంజపడుగు కొమ్మలు, మాజీ ఎంపీటీసీలు ఆగే వెంకన్న, మాజీ సర్పంచ్ ఊకంటి యాకూబ్ రెడ్డి, కొమ్ము రాహుల్, తరాల సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**కేసముద్రం మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థుల జాబితా** 1) జాటోత్ సుజాత హరినాయక్, 2) ధరావత్ రవీందర్, 3) బాదావత్ పవన్ కళ్యాణ్, 4) దూడపాక కృష్ణ, 5) పురం రాజమణి, 6) పాయిరాల శరత్ యాదవ్, 7) రావుల వినయ్ రెడ్డి, 8) పీర్నాకీ సౌజన్యశివ, 9) రావుల కావ్య శ్రీనాథ్ రెడ్డి, 10) మేకల శారద సురేష్, 11) ఆగే రాము, 12) సంగే రజిత, 13) కన్నెబోయిన సుజ శ్రీనివాస్, 14) బానోత్ అరుణకుమారి దేవేందర్, 15) గుగులోత్ సునీత వీరు నాయక్, 16) కొమ్ము స్వాతి రాహుల్. బిఆర్ఎస్ నుండి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకుని, కేసముద్రం మున్సిపాలిటీలో గులాబిజెండా ఎగురవేయాలని ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో ఫైర్ సేఫ్టీ పాఠాలు చెబుతున్న హైడ్రా

హైదరాబాద్ నగరంలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న అగ్ని ప్రమాదాల నేపథ్యంలో హైడ్రా అప్రమత్తమైంది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే లక్ష్యంతో ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన కల్పించేందుకు నగరం నలుమూలలా భారీ ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా వాణిజ్య సముదాయాలు, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు ఈరోజు షామీర్‌పేట్‌లోని చీ+ వ్యాలీలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో ప్రభాకర్ గౌడ్ గారిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్. ఏలూరి శ్రీనివాస్. శ్రీనివాస్ రెడ్డి.తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం

### వార్డు సభ్యులు-మద్రాసు శివ యాదవ్



వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి /రాము పకాడి : సాటి మనిషికి ఆపద వస్తే కష్టకాలంలో సహాయం చేయడానికి యువ ప్రజాప్రతినిధులు ముందుంటున్నారు. మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న వెంకట్ రామ్ మాతృమూర్తి బిచ్చ్యాని అనారోగ్యంతో మంగళవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న చెదురుపల్లి గ్రామ వార్డు సభ్యులు మద్రాస్ శివా యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 2 వేల రూపాయలు అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని అధైర్య పడకుండా ఉండాలని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు తగుళ్ల రాజు యాదవ్, కమ్మగోని మహేష్ గౌడ్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో హెచ్ఈసి గ్రూప్ ఏర్పాటు చేయాలి



వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి రామానుజన్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ ఇ సి గ్రూప్ ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావుకి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సంతోష్ నాయక్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ ఇ సి విద్యార్థులు వినూత్న కెరియర్ కు అవకాశం ఉందని, హిస్టరీ, సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు చదివిన విద్యార్థులు.. సివిల్స్ మొదలుకొని గ్రూప్స్ వరకు అనేక పోటీ పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటుందని, దీంతోపాటు పాటు లా, సోషల్ వర్క్, టీచింగ్ కెరీర్ వంటి చక్కటి మార్గాలను విద్యార్థులు అంది పుచ్చుకుంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దళిత, బహుజన, ఆదివాసి, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు లో పెట్టుకొని హెచ్ ఇ సి గ్రూప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్ యాదవ్, కార్తీక్ నాయక్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్తిరూపిణీ

### -అమ్మవారి అద్భుత నామం.



మంత్రాలయం ఫిబ్రవరి03 (నందిదినపత్రిక ప్రతినిది) ముక్తిరూపిణీ అంటె మోక్షమే స్వరూపముగా కలది. అమ్మవారు అమృతమూర్తి. చూపులతో అమృతాన్ని కురిపిస్తారు. జీవుడు అర్థకామాలనే కోరుకున్నా అవి ధర్మబద్ధమైతే అమ్మవారు మోక్షాన్ని కూడా అనుగ్రహిస్తారు. ఎవరికి ఎలా మోక్షం ఇద్దామా అని ఆలోచనచేస్తూ అవకాశాలను ఇస్తూఉంటారు.అవకాశాలను సద్వినియోగంచేసుకునేవారు మోక్షం పొందుతారు.నేరుగా అమృతం త్రాగిన బ్రహ్మాది దేవతలు మళ్ళీజన్మ తీసుకో వలసిరావచ్చేమో కాని అమ్మవారి అమృతాన్ని పొందినవారు మోక్షం, జన్మరాహిత్యం పొందుతారు. అరుణోపనిషత్తునందు నాశరీరము నంతను అమృతము నందుంచుము. 72 వేల నాడులను తడుపుము. నన్ను విశ్వము నందు పుట్టినవానిగా ఎరుంగుము, అని ప్రార్థిస్తాం పరమేశ్వరుడిని.భాగవతమునందు ఓఅద్భుతఘట్టంఉంది. కృష్ణుడు గోపబాలురతో దూడలను త్రోలుకుంటూ యమున ఒడ్డుకు వెడతారు. దాహంతో కొందరు బాలురు అక్కడ మడుగులో దిగి నీరు త్రాగి చనిపోతారు. ఆ మడుగులో కాళీయుడు అనే సర్పరాజు ఉండడంవల్ల నీరు విషపూరితం అయిపోయింది.

**పోతనగారు అద్భుత పద్యం వ్రాసారు:కాళిందిలో విషకలిత** తోయము ఈక్షణామృత ధారలైలమి గురిసి ఈక్షణ, అమృతధారల, ఎలన్కురిసి ప్రేమతో అమృత ధారలు కురిసే చూపులతో చని పోయిన గోప బాలురను అందర్నీ బ్రతికించారుట కృష్ణుడు. అంతమంది గోపబాలకులు చనిపోవడం చూసిన కృష్ణుడి కళ్ళవెంట అమృతధారలు కురిసాయిట. ఎంత అద్భుతం.తనను నమ్ముకున్న వారు అంటే ఎంత అభిమానమో, ప్రేమో. అజ్ఞానంతో అశాస్త్రీయంగా సేవించినా శరణాగతంటే చాలు మోక్షాన్ని అనుగ్ర హిస్తారు అమ్మవారు. అవ్యాజ కరుణామూర్తి.

## రాజాజయచంద్రుడు బ్రాహ్మణులకు దానాలు చేశాడు.

### -కాశీలో దేవాలయాలు కట్టించాడు.యజ్ఞాలు,యాగాలు చేశాడు.-సనాతన ధర్మపరి రక్షకుడు ఓలెక్కన చూస్తే.



మంత్రాలయం ఫిబ్రవరి04. మహమ్మద్ ఘోరీ పృథ్వీరాజ్ చౌహాన్ ను ఓడించడానికి భారత్ లోకి ముష్కర మూకలు ప్రవేశించడానికి కారణమయ్యాడు. వందల సంవత్సరాల బానిసత్వం. ఆతరువాత మఠాలు.గుళ్ళు, గోపురాలు,యజ్ఞాలు,యాగాలు. అన్నీ గాయబ్. పరాధీనం అయిపోయిన బ్రతుకులో జయచంద్రుడు కూడా అదే ఘోరీ చేతిలో దారుణం అయిన చావు పొందాడని చెబుతారు.వ్యక్తిగత కక్షలు. బలహీనతలు.రాజకీయ వైరుధ్యాలు, మనదేశాన్ని బానిసత్వం వైపు నెట్టేశాయి. దేశభక్తి లేని దైవభక్తి మామూలు ప్రమాదం కాదు. రాణాప్రతాప్ తమ్ముడు.శక్తి సింగ్ దైవ భక్తుడు. మేవాడ్ యువరాజు. కొందరు సెక్యులర్లు అహిం సావాదులు ఇచ్చిన సలహాతో అక్బర్ తో చేరిపోయాడు. రామశర్మ అనే పండితుడు ఏకంగా రాణాప్రతాప్ కే సలహా ఇచ్చాడు. అన్ని మతాలు ఒకటే పైగా అతడు క్రూరుడు శక్తిమంతుడు అక్బర్ తో కలిసి నడుఅని. ఇలాంటి దైవభక్తులు. రకరకాలుగా ఏర్పరిచిన సందేహాలు,దేశసంరక్షణను బలహీన పరచడంతో రాణాప్రతాప్ చివరికి అడవుల పాలయ్యాడు. శివాజీ జీవితం కూడా ఇటువంటి చెత్తకు అనుమతి కాదు. శివాజీ మహారాజు కాలంలో సదాశివ రామచంద్ర, సదాశివభౌ వంటి కొంతమంది బ్రాహ్మణ మంత్రులు. శివాజీ తరువాత మరాఠ సామ్రాజ్యంలో కొంతమంది మంత్రులు ధార్మికచర్చలు, శాస్త్రాల మీద ఎక్కువగా దృష్టి పెట్టారు. కానీ మొఘలులతో యుద్ధ వ్యూహం. శక్తి ఏకీకరణలో బలహీనత శివాజీ స్థాపించినశక్తి ఏకీకృతరూపం తగ్గింది. పరిణామాలు తెలిసినవే.అయితే వీరిని దేశభక్తి లేని వారని కాదు గానీ రాజకీయ నిర్ణయాల్లో బలహీనులు అని చరిత్రకారులు చెబుతారు. అయితే శివాజీ బలహీనతకు లోనైనప్పుడు సమర్థ రామదాసువంటి వారు. యుద్ధం ఎంతటి ఆవశ్యకమైనది చెప్పి ఉత్సాహ పరిచారు.యాదవుల రాజు రామ్‌చంద్రదేవుడు, దేవగిరి యాదవ రాజ్యంలో భక్తి ఉద్యమాలు.ఆలయనిర్మాణాలు. పండితుల పోషణ ఎక్కువ. పరిపాలన.రక్షణ బలహీనంగా ఉండడంతో అలౌద్దీన్ ఖిల్జీ దాడిలోవెంటనే నేలచూపు చూసాడు.భక్తి సాంస్కృతిక అభివృద్ధి ఉన్నా, దేశరక్షణలో బలహీనత చూపాడు. విజయ నగరం చివరిదశ పాలకులు. తద్వె వంశపాలకులు భక్తి, సంస్కృతి, ఆలయాలపై ఎక్కువ దృష్టి. బహ్మనీ గోల్కొండ అహ్మద్‌నగర్ ఐక్యతను అంచనా వేయలేక పోవడంతో తల్లీకోట యుద్ధం. రాక్షసతంగడిలో భయంకర పరాభవం ఎదురైంది. చరిత్ర చెబుతున్న పాఠాలు తలకు ఎక్కించుకోక పోతే,తలకాయ మిగలదు. దేశభక్తి లేని దైవ భక్తి చాలా ప్రమాదకరం.ఫామ్ హౌస్ యజమాని యజ్ఞాలు చేస్తాడు. యాదాద్రి కట్టాడు. రాహుల్ దత్తాత్రేయ గోత్ర నిర్మాత రేవంత్ పీఠాధిపతి ముందు తుండు కప్పుకుని కింద కూర్చున్నాడు వంటివి కన్ఫ్యూజ్ చేసేవే కాకుండా. దేశాన్ని తప్పుడు పంథావైపు నడిపిస్తాయి. ఆవెంటనే వాళ్ళు రాఫెల్ కూలాయి. పాకిస్తాన్ ముడ్డి మీద తన్నింది అన్నారు. ఎంతటి మనో వైకల్యం అది. దేశద్రోహకర వ్యాఖ్య అది.దేశభక్తి లేకుండా కేవలం రాజకీయప్రయోజనాలు మాత్రమే చూసుకుని. హిందువులను తప్పుదారిపట్టించే దైవభక్తి నటించే వారిని బాగా గమనించు కోవాలి. లేకుంటే మళ్ళీ దుర్భర బానిసత్వానికి ఎంతో దూరంలో ఉండదు దేశం.దేశభక్తితో కూడిన దైవభక్తి చాలా అవసరం.

# ఏపీలో కల్తీ నెయ్యి మంటలు !

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాదం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్లు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టైరిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ప్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి రామానుజన్ వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు నారమ్మ (80) అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు అందజేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని, అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య, ఎండి హామీద్, ఎండి రషీద్, వార్డు సభ్యులు మారేపల్లి శ్రీను, ఇట్లా సుధాకర్, గంటల రామకృష్ణ, మట్ట సత్యం గౌడ్, పిల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎకరా భూమి కోసం దారుణం

### సవతితల్లి, సోదరుడి దారుణహత్య

### హత్యలతో గ్రామంలో తీవ్ర విషాదం


అనంతపురం జిల్లాలోని శింగనమల మండలం తరిమెల గ్రామంలో దారుణ ఘటన జరిగింది. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అత్యంత అమానుషంగా హత్యకు గురయ్యారు. తరిమెల గ్రామానికి చెందిన నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నల్లప్ప మరణించిన తర్వాత ఆయనకు సంబంధించిన ఆస్తి పంపకాల విషయంలో మొదటి భార్య పిల్లలకు, రెండవ భార్యకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర వివాదాలు నడుస్తున్నాయి. ఈ వివాదాలే ఇప్పుడు హత్య వరకు దారితీశాయి. నల్లప్ప రెండవ భార్య యల్లమ్మ(38) స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. యల్లమ్మ సహా ఆమె కుమారుడు చిన్నా(22)లను దారుణంగా చంపేశారు. కొద్ది కాలం నుండి ఆ ఎకరా పొలంలో మాకూ సగం కావాలంటూ పెద్ద భార్య లక్ష్మీదేవి కొడుకులు ఇద్దరు ఎల్లమ్మతో గొడవ పడుతుండేవారు. ఆ గొడవల వల్ల సోమవారం అర్ధరాత్రి సమయంలో ముందస్తు ప్లాన్‌తో ఎల్లమ్మ ఆమె కొడుకు చిన్న ఇద్దరు ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు ఒక్కసారిగా లక్ష్మీదేవి కొడుకులు ఓంకార్, జగజ్జీవన్ ఇద్దరూ వేటకొడవళ్ళతో వచ్చి ఎల్లమ్మ కొడుకును నరికారు. ఎల్లమ్మను వెంటాడి ఆమె తల నరికి తలను తీసుకొని గ్రామంలో ఉన్న నాగుల కట్ట మీద పెట్టి ఎవరైనా రండిరా ..! అంటూ పెద్దగా కేకలు వేస్తూ లక్ష్మీదేవి కుమారులు రెచ్చిపోవడంతో గ్రామ ప్రజలు భయపడి ఇంటిలో నుంచి బయటికి ఎవరు కూడా రాలేకపోయారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి గాలిస్తున్నారు. మొదటి భార్య కుమారులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక సమాచారం. భూమి లేదా ఇతర ఆస్తుల పంపిణీలో తలెత్తిన ఘర్షణలే ఈ జంట హత్యలకు ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ ప్రకారం.. హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు తరిమెల గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ రెండు హత్యలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ కలహాలు ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తి కోసం కనికరం లేకుండా ప్రాణాలు తీయడం సమాజంలోని నైతిక విలువల పతనాన్ని సూచిస్తోంది. ఆస్తి తగాదాల నేపథ్యంలోనే ఈ హత్యలు జరిగినట్లు ప్రాథమికంగా తేలిందని పోలీసులు వెల్లడించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని జిల్లా పోలీసులు తెలిపారు.

## సీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం

### రేవంత్ రెడ్డి విమర్శలపై మండిపడ్డ హరీష్ రావు

కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. విద్వేష రాజకీయాలకు, నరంలేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు. ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అని ఘాటు విమర్శలు చేశారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అన్నారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి..? నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## బిఆర్ఎస్ కేసముద్రం పట్టణ ప్రధాన కార్యదర్శిగా నర్సింగం వెంకటేశ్వర్లు ఎన్నిక.



కేసముద్రం, ఫిబ్రవరి 03(నంది పత్రిక): బిఆర్ఎస్ కేసముద్రం పట్టణ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ నగర్ కు చెందిన సీనియర్ నాయకులు నర్సింగం వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగుర వేయాలని తెలిపారు. 16 వార్డులలో బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ మాయ మాటలతో గద్దె నెక్కి నేడు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ కి పట్టణ ప్రజలు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను తుచా తప్పకుండ పాటిస్తూ, పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. కేసముద్రం మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగుర వేస్తామని పేర్కొన్నారు. తన ఎన్నిక కు సహకరించిన బిఆర్ఎస్ మండల, పట్టణ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జమాఖర్చులపై నిఘా

### ప్రతిపైసనూ లెక్కించనున్న అధికారులు

మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ప్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ. 2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ. 3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ. 4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ. 5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ప్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక కూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

### తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు

తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో

అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ. 2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ. 6 వేలు పెరగ్గా.. వెండి రూ. 20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ. 1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ. 2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## విఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకో నున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది. కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45బీఖీ విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45బీఖీ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అ÷-దదెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు. అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45బీఖీ విమానంలో బయలుదేరారు.

## దేశ గోప్యతను అడ్డుకోలేరు

### వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ

### ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి

### మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం

ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## వ్యాపారిని హెల్మెట్లతో కొట్టి చంపిన డెలివరీ బాయ్స్

దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత రద్దీ ప్రాంతమైన కనాట్ ప్లేస్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యాపారిని ముగ్గురు ఫుడ్ డెలివరీ బాయ్స్ హెల్మెట్లతో కొట్టి చంపారు. ఈ ఘటనలో శివమ్ గుప్తా (36) అనే వ్యాపారి ప్రాణాలు కోల్పోయాడు. చిన్న వాగ్వాదంతో మొదలైన గొడవ ఈ హత్యకు దారితీసింది. పోలీసుల వివరాల ప్రకారం, జనవరి 3వ తేదీ రాత్రి శివమ్ గుప్తాకు, ముగ్గురు ఫుడ్ డెలివరీ బాయ్స్ కు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఆగ్రహానికి గురైన నిందితులు హెల్మెట్లతో శివమ్‌పై విచక్షణారహితంగా దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, రక్తపు మడుగులో ఉన్న శివమ్‌ను ఆసుపత్రికి తరలించారు. దాదాపు 16 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన శివమ్, జనవరి 19న మృతి చెందాడు. మృతుడు శివమ్ గుప్తా, పహాడ్‌గంజ్‌లో వ్యాపారం చేసే అనిల్ కాంత్ గుప్తాకు ఏకైక కుమారుడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. "నాకు నా కొడుకే సర్వస్వం. మాకు న్యాయం జరగాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి. ఇలాంటి దుస్థితి మరే కుటుంబానికీ రాకూడదు" అని శివమ్ తండ్రి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఘటన ఢిల్లీలో తీవ్ర కలకలం రేపింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com